# కరీంనగర్ వార్త



కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

మంగళవారం 24, సెప్టెంబర్ 2024 | 16 పేజీలు


## ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి



కరీంనగర్, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త : ప్రజావాణి దరఖాస్తులను ఆలస్యం చేయకుండా సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ప్రఫుల్ పటేల్, మున్సిపల్ కమిషనర్ చాహత్ భాజ్‌పాయ్‌తో కలిసి ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు.

16లో...

# ఉద్యోగాలకు విఆర్ఏల ఎదురుచూపులు



జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త : నిజాం ప్రభుత్వం నుండి నేటి కాంగ్రెస్ ప్రభుత్వం వరకు గ్రామాల్లో స్వేత సింది, నీరటి, సుంకరి, మస్కురి, గ్రామ సేవకుడు, విఆర్ఏ గల పేర్లతో పిలువబడుతూ గ్రామాలలో రెవెన్యూ శాఖలో కింది స్థాయి సిబ్బందిగా గ్రామంలో ఉంటూ రైతుల నుండి భూమిశిస్తు వసూలు చేస్తూ, ప్రకృతి వైపరీత్యాలలో ప్రజలను, శాంతి భద్రతలను కాపాడుతూ ప్రభుత్వంలో ఉన్న అన్ని శాఖల అధికారులకు గ్రామానికి సంబంధించిన సమాచారం అందిస్తూ అతి తక్కువ జీతంతో నాటి మూడు రూపాయల జీతం నుండి నేడు 10,500 చాలీచాలని జీతంతో పూట గడుపుకుంటూ తాత, ముత్తాతల నుండి వారసత్వ ఉద్యోగం చేస్తు వస్తున్న దళిత కుటుంబాలు గత టిఆర్ఎస్ ప్రభుత్వం విఆర్ఏల సర్దుబాటు కోసం ఇచ్చిన జీవో 81,85,98 వలన ప్రమోషన్ పొంది 51 నుండి 61 వయస్సు మధ్య గల వృద్ధ విఆర్ఏ కుటుంబాలు తెలంగాణ రాష్ట్రంలో దాదాపుగా 2500 దళిత కుటుంబాలు రోడ్డున పడ్డాయి.

2 లో..

- విఆర్ఏ వ్యవస్థను రద్దు చేసిన గత ప్రభుత్వం
- కాంగ్రెస్ ప్రభుత్వం న్యాయం చేయాలని వేడుకోలు
- రాష్ట్ర వ్యాప్తంగా తహశీల్దార్లను కలిసి వినతిపత్రం అందజేసిన 55 నుండి 61 వయస్సు మధ్యగల పూర్వ విఆర్ఏలు
- రిటర్మెంట్ అవుతున్న విఆర్ఏ వారసులకు ఉద్యోగాలు వచ్చేలా ప్రభుత్వానికి వినతి





2 లో..

## కాంగ్రెస్ మంత్రులు కాళేశ్వరం ప్రాజెక్టుపై అవగాహన పెంచుకోవాలి

మాజీ ఎంపీ, మాజీ ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్‌కుమార్

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రం సాధించిన తర్వాత ఉమ్మడి రాష్ట్రంలో నిరాధరణకు గురైన ఈ ప్రాంతం నీళ్లు, నిధులు, నియమకాల కోసం ఏ సంకల్పంతోనైతే.. తెలంగాణ రాష్ట్రం తెచ్చుకున్నామో.. అ సంకల్పాన్ని ఈ రాష్ట్ర ప్రజలకు ఫలాలు అందే విధంగా కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మాణం చేపట్టి దాని కింద మరో 5-6 ప్రాజెక్టులు నిర్మాణం చేసి, లక్షలాది ఎకరాలకు సాగునీరు, తాగునీరు అందిస్తుంటే అవగాహన లేని కాంగ్రెస్ ప్రభుత్వం, రాష్ట్ర మంత్రులు కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంపై అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని మాజీ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు, మాజీ ఎంపి బోయినపల్లి వినోద్‌కుమార్ తీవ్ర విచారం వ్యక్తం చేసారు. కేసిఆర్ ప్రభుత్వ హయాంలో చారెడు నీళ్ల కోసం ప్రణాళికలు రూపొందించలేదని, బిందెడు నీళ్ల కోసం ప్రాజెక్టులు నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు.

## సర్కారు బడిలో మెరుగైన వసతులు

మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ

మానకొండూర్, ప్రభాతవార్త : సర్కార్ బడిలో చదువుకునే విద్యార్థుల కోసం రాష్ట్ర ప్రభుత్వం మెరుగైన వసతులను కల్పిస్తుందని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు.

2 లో..



## మళ్ళీ తెరపైకి పివి జిల్లా

మంత్రి శ్రీధర్‌బాబుకు వినతి పత్రం సమర్పించిన జేసీ నేతలు



జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త: హుజురాబాద్ బిడ్డ.. భారతవానిని పరిపాలించిన బహుబాష కోవిదుడు.. పాములపర్తి వెంకట నర్సింహరావు (పివి నర్సిహరావు) పేరున ప్రత్యేక జిల్లా ఏర్పాటు కోసం జెఎసిగా ఏర్పడిన సబ్బండవర్గాల ప్రజలు 2016 నుండి పివి జిల్లా ఏర్పాటు కోసం జేఏసీఆధ్వర్యంలో ఎన్నో ప్రజాస్వామ్యబద్ధంగా ఉద్యమాలు కొనసాగుతూనే ఉన్నాయి.

16లో...

# ఉద్యోగాలకు వీఆర్ఏల ఎదురుచూపులు

మొదటి పేజి తరువాయి...

తక్కువ సర్వీస్ చేసి ఎలాంటి ఆర్థిక ప్రయోజనం లేకుండానే పదవి విరమణ పొందుతూ ఉన్న ఒక్క ఆర్థిక వనరు కోల్పోయి కుటుంబ పోషణ భారం అయ్యి తినడానికి తిండి లేక రోడ్డున పడే పరిస్థితి ఏర్పడింది.ఇప్పటికే రాష్ట్రంలో దాదాపు 600 మంది రిటర్మెంట్ అయ్యారు.ఇంకా ఇతర సమస్యలతో కూడా భాధ పడుతున్నాం.కావున మీరు మా యందు మానవీయ కోణంలో ఆలోచించి,మేము 100ల సంవత్సరాలుగా గ్రామాల్లో చేస్తున్న వెట్టి చాకిరి గుర్తించి గత ప్రభుత్వంలో జరిగిన అన్యాయాన్ని రెవెన్యూ శాఖ మంత్రితో ఈనెల 29వ తేదిన జరిగే సమావేశంలో మా సమస్య గురించి వారికి వివరించి ఈ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి తక్కువ సర్వీస్ చేసి ఎలాంటి బెనిఫిట్స్ లేకుండా రిటర్మెంట్ అవుతూ రోడ్డున పడుతున్న 55 నుండి 61 వయస్సు మద్య గల పూర్వ విఆర్ఎ 2500ల స్థానంలో వారి వారసులకు ఉద్యోగ అవకాశం కల్పించే విధంగా చేసి మా దళిత కుటుంబాలకు న్యాయం జరిగే విధంగా చూడాలని 55 నుండి 61 వయస్సు మద్య గల పూర్వ విఆర్ఎలు రాష్ట్రవ్యాప్తంగా వినతిపత్రులు అందజేశారు.



# కాంగ్రెస్ మంత్రులు.. కాళేశ్వరం ప్రాజెక్టుపై అవగాహన పెంచుకోవాలి

మొదటి పేజి తరువాయి...



కేసిఆర్ ప్రభుత్వ హయాంలో చారెడు నీళ్ల కోసం ప్రణాళికలు రూపొందించలేదని, బిందెడు నీళ్ల కోసం ప్రాజెక్టులు నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. కాంగ్రెస్ మంత్రులు అవగాహన లేకుండా లక్ష కోట్లు.. గోదావరి నీటిలో కొట్టుకుపోయాయంటూ దుష్పచరాలు చేస్తూ.. అధికారం చేజెక్కించుకున్న తర్వాత 87 పిల్లర్లలో మేడిగడ్డ వద్ద మూడు పిల్లర్లు కుంగిపోయినంత మాత్రాన ప్రపంచమే మునిగిపోయినట్లుగా.. గాబారా చేసిన నేతలు ఒక్క బస్తా సిమెంట్‌తో నైన మరమ్మత్తులు చేయకపోవడం దురదృష్టకరమని మాజీ ఎంపి వినోద్‌కుమార్ తీవ్రంగా దుయ్యబట్టారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ఢిల్లీలో వాటర్ అథారిటీ ముందు కూర్చొని, అనుమతులు తీసుకుని, మరమ్మత్తులు చేపట్టాలని ఆయన హితబోదచేసారు. కాళేశ్వరం ప్రాజెక్టు అంటే లక్ష కోట్ల మాట కాదని.. 1964లో శ్రీరాం సాగర్ ప్రాజెక్టు అప్పటి ప్రధాని జవహార్‌లాల్ నెహ్రూ శంకుస్థాపన చేస్తే.. 2014 వరకు ఈ తెలంగాణ ప్రాంతంలో కాంగ్రెస్ నేతలు ఒక్క ప్రాజెక్టు నిర్మించిన దాఖలాలు లేవన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు కింద ఆరు చిన్న చిన్న ప్రాజెక్టులు వేలాది కిలోమీటర్ల కాలువలు, విద్యుత్ లైన్‌లు, సబ్ స్టేషన్‌లు, దానికి సంబంధించిన మరెన్నో అంతర్గత విధివిధానాలు ఉంటాయన్న కనీస ఇంగిత జ్ఞానం కాంగ్రెస్ పార్టీ నేతలకు లేకపోవడం విడ్డూరమని మాజీ ఎంపి వినోద్‌కుమార్ దుయ్యబట్టారు.

**రైతుల రుణమాఫీ.. పూర్తి స్థాయిలో చేయండి.. ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి డిమాండ్..**

కళ్లబొల్లి మాటలతో.. రాష్ట్ర రైతాంగాన్ని, అన్ని వర్గాల ప్రజలను పక్కదారి పట్టించి, 1.8 శాతం ఓట్ల మెజార్టీతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి తక్షణమే రెండు లక్షల రుణమాఫీ పూర్తి స్థాయిలో అన్ని క్యాటగిరిలో ఉన్న రైతులకు మాఫీ చేయాలని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి విలేకరుల సమావేశంలో డిమాండ్ చేసారు. హుజురాబాద్ నియోజకవర్గంలో ఏ గ్రామానికి వెళ్లిన 60శాతం రైతులు ఇంక రుణమాఫీ కాలేదంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారని, తక్షణమే హుజురాబాద్ నియోజకవర్గంలో నూటికి నూరు శాతం రైతు రుణమాఫీ చేయాలంటూ కౌశిక్‌రెడ్డి డిమాండ్ చేసారు. రాష్టంలో రైతు రుణమాఫీ, రైతు భరోసా, దళితబంధు పథకాలపై కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయడంలో తత్సారం చేస్తుందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేసారు. కేవలం 40శాతం మంది రైతులకు మాత్రమే రైతు రుణమాఫీ జరిగిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా మరో నెలరోజుల్లో పూర్తి స్థాయిలో పంటలు చేతికి అందివస్తున్నాయని, ఇంత వరకు రైతు బంధు కింద రైతులకు ఎకరానికి 15వేల రూపాయలు ప్రభుత్వం ఇస్తానని చెప్పి, ఈరోజు వరకు రైతుల ఖాతాల్లో రూపాయి జమకాలేదని, ఇంక ఎప్పుడు ఇస్తారంటూ కౌశిక్‌రెడ్డి ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు. రైతు భీమాపై 18 సంవత్సరాల నుండి 60 సంవత్సరాల రైతులకు ఎప్పుడు వారి కుటుంబాలకు భద్రత కల్పిస్తారని కౌశిక్‌రెడ్డి ప్రశ్నించారు. తెలంగాణ రాష్టంలో దళితుల సమగ్ర, ఆర్థిక అభివృద్దే లక్ష్యంగా మాజీ ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ పార్టీ అధినేత కె చంద్రశేఖర్‌రావు హుజురాబాద్ నియోజకవర్గాన్ని పైలేట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసుకుని, దళితబంధు పథకాన్ని ప్రవేశపెట్టి, 18వేల మందికి మంజూరు చేసి, అవకాశం కల్పిస్తే.. కొద్ది మందికి ఇంక రెండోవ విడుత దళితబంధు నిధులు బ్యాంకుల్లో ఉండగా.. ఎందుకు విడుదల చేయడం లేదని కౌశిక్‌రెడ్డి ప్రశ్నించారు. రైతుల రుణమాఫీ, రైతుబంధు, దళితబంధు పథక నిధులు తక్షణమే అమలు చేయకపోతే వేలాది మంది రైతులతో కరీంనగర్ కలెక్టరేట్‌ను ముట్టడిస్తామని, కాంగ్రెస్ నేతలను రోడ్లపై తిరగనివ్వమని ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి హెచ్చరించారు. ఈ విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్‌రావు, మాజీ టూరిజం కార్పోరేషన్ చైర్మన్ గెల్లు శ్రీనివాస్ యాదవ్, మాజీ ఎస్సి కార్పోరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్, జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కల్లపల్లి రాజేశ్వర్‌రావు, హుజురాబాద్ మున్సిపల్ చైర్మన్ గందె రాధికశ్రీనివాస్, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు టంగుటూరి రాజ్‌కుమార్, మాజీ ఎంపిపి ఇరుముల్ల రాణి సురేందర్‌రెడ్డి, ముసిపట్ల రేణుక తిరుపతిరెడ్డి, సరిగొమ్ముల పావని వెంకటేష్, దొడ్డె మమత దుర్గాప్రసాద్, సింగిల్ విండో చైర్మన్లు పొనగంటి సంపత్, కొండాల్‌రెడ్డి, విజయభాస్కర్‌రెడ్డి, మాజీ జెడ్పిటిసి మాడ వనమాల సహదేవరెడ్డి, సీనియర్ బిఆర్ఎస్ నాయకులు పోల్నేని సత్యనారయణరావు, తక్కల్లపల్లి సత్యనారయణరావు, ఇంద్రాసేనారెడ్డి, మాజీ జెడ్పిటిసి నవీన్, తిరుపతిరావు, పోల్నేని మనోహర్‌రావు, సురేందర్‌రావు, చుక్క రంజీత్, పొడేటి రామస్వామి, అయిలయ్య, మున్సిపల్ కౌన్సిలర్ గాజుల భాస్కర్‌లతో పాటు పలువురు బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొగన్నారు.

# విద్య, వైద్య రంగాలకు అధిక ప్రాధాన్యత

చెన్నారావుపేట, ప్రభాతవార్త

గత ప్రభుత్వాల కంటే అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం విద్యా, వైద్య రంగాలకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. ఎమ్మెల్యే సోమవారం మండలంలో పర్యటించి శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు నిర్వహించారు. కోనాపురం, పాపయ్యపేట గ్రామాల్లో ఉన్నటువంటి నూతన భవనాలను ఎమ్మెల్యే ప్రారంభించారు. అలాగే అమీనాబాద్ మోడల్‌పాఠశాలలో రూపాయలు 30లక్షల వ్యయంతో నిర్మించనున్న డైనింగ్ హాల్ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే భూమి పూజ చేశారు. చివరగా రైతు వేదికలో కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ లబ్ధిదారులకు చెక్కుల పంపిణి చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికైనా ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటుందన్నారు. మెరుగైన వైద్యం నాణ్యమైన విద్య అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. గత ప్రభుత్వాలు విద్యారంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేశాయన్నారు. మోడల్ పాఠశాలలు ఏర్పాటు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం మోడల్ పాఠశాలను ఏ మాత్రం పట్టించుకోవడం లేదన్నారు. అయినప్పటికి తాము విద్యార్థుల సంక్షేమం కోసం కృషి చేస్తామన్నారు. అలాగే ప్రజా ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రజలకు నాణ్యమైన వైద్యాన్ని అందిస్తున్నామన్నారు. అలాగే రానున్న రోజుల్లో మరిన్ని అభివృద్ధి పనులు సంక్షేమ పథకాలను అమలు చేస్తామన్నారు. ప్రజలు ఎలాంటి ఆందోళన చెందకూడదని, దశల వారిగా ప్రభుత్వ పథకాలు అందిస్తామన్నారు.

**ఎమ్మెల్యే దొంతికి ఘన స్వాగతం....**

కాగా మండలానికి విచ్చేసిన ఎమ్మెల్యే దొంతికి ఘన స్వాగతం పలికారు. అమీనాబాద్ మోడల్ పాఠశాలలో గత ప్రిన్సిపాల్, ప్రస్తుత ప్రిన్సిపాల్‌లు ప్రసన్నలక్ష్మి, జ్యోతిలు ఎమ్మెల్యేకు బోకే అందించి స్వాగతించారు. అలాగే కోనాపురంలో వైద్యాధికారిణి డాక్టర్ సరోజన సిబ్బందితో కలిసి స్వాగతించారు. కాగా రైతు వేదిక వేద్ద తహసీల్దార్ ఫణికుమార్ ఎమ్మెల్యేకు పుష్పగుచ్చం అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో శ్రీవాణి, తహసీల్దార్ ఫణికుమార్, వైద్యాధికారిని సరోజ, నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, పిసిసి సభ్యులు రంజిత్‌రెడ్డి, రామానంద్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు భూక్య గోపాల్‌నాయక్, జిల్లా కార్యదర్శి మొగిళి వెంకటరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్యగౌడ్, కిసాన్‌సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు మధుసూధన్‌రెడ్డి, మండల అధ్యక్షుడు సంపత్‌రెడ్డి, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు పార్వతమ్మ, జిల్లా ప్రధాన కార్యదర్శి తూటి పావని, మండల ఉపాధ్యక్షులు నన్నెబోయిన రమేష్‌యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్లు సిద్దెన రమేష్, తప్పెట రమేష్, యూత్ మండల అధ్యక్షుడు బండి హరీష్, మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు బండి పద్మతో పాటు తదితరులు పాల్గొన్నారు.



## సర్కారు బడిలో
# మెరుగైన వసతులు

మొదటి పేజి తరువాయి...

సోమవారం మానకొండూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ హైస్కూల్‌లో విద్యార్థులకు షూ పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ పమేలాసత్పతి చొరవతో రాష్ట్రంలోనే మొదటిసారిగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు షూ పంపిణీ కార్యక్రమాన్ని పంపిణీ చేయడం గొప్ప విషయం అన్నారు. ప్రభుత్వ పాఠశాలలకు రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా విద్యుత్‌ను రాష్ట్ర ప్రభుత్వం అందించనుందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యమన్నారు. గత కొన్నేళ్లుగా పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయుల సమస్యలను కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే పరిష్కరించడం జరిగిందన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి తల్లిదండ్రులకు గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఎమ్మెల్యే సూచించారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయంలో కళ్యాణలక్ష్మి, షాదీముభారక్ పథకం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన చెక్కులను ఎమ్మెల్యే చేతులమీదుగా లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి జనార్ధన్‌రావు, మండల అధికారులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# 29న పిఎల్ఆర్ స్టాండర్డైజేషన్ సమావేశం

**గోదావరిఖని, ప్రభాతవార్త:** బొగ్గు గని కార్మికుల దీపావళి బోనస్ పెర్ఫార్మెన్స్ లింక్ రివార్డు పిఎల్ఆర్ స్టాండర్డైజేషన్ సమావేశం ఈ నెల 29న న్యూఢిల్లీలో జరుగనుందని సింగరేణి కోల్‌మైన్స్ కార్మిక సంఘ్ అధ్యక్షులు యాదగిరి సత్తయ్య ఒక ప్రకటనలో తెలిపారు. బొగ్గు గని కార్మికులకు సంబంధించిన దీపావళి బోనస్ గత సంవత్సరం 85,500 రూపాయలు నిర్ణయం జరిగిందని, ఈ సంవత్సరం కార్మికులకు ఆశాజనకంగా ఉండే బోనస్ సాధించి తీరుతామని ఆ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సమావేశంలో బొగ్గు పరిశ్రమల ఇన్‌చార్జి, జెబిసిసిఐ సభ్యులు కొత్తకాపు లక్ష్మారెడ్డి, బిఎంఎస్ నుంచి సుధీర్ గురుడే, ఎబికెఎంఎస్ ప్రధాన కార్యదర్శి మజ్రుల్ అక్యు అన్సారీ, సింగరేణి నుంచి తాను కూడా పాల్గొనున్నట్లు తెలిపారు.

# అంగన్‌వాడీ చిన్నారులకు ఆరోగ్య పరీక్షలు

**మల్యాల, ప్రభాత వార్త:** మల్యాల మండలం ముత్యంపేట అంగన్‌వాడీ కేంద్రంకు చెందిన పలువురు చిన్నారులకు సోమవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్య పరీక్షలను నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్రం టీచర్ తాళ్ళ శోభారాణి ఆధ్వర్యంలో విద్యార్ధులను ఆసుపత్రికి తీసుకెళ్ళి పోషక విలువలు కలిగిన బాలామృతం తో పాటు బాలామృతం ప్లస్ వంటి పోషక విలువలు కలిగిన ప్యాకెట్లను అందజేసి ఇప్పటి వరకు పిల్లల ఎదుగుదల బరువులను పరీక్షించారు. తక్కువ బరువుతో ఉన్న రెండున్నర సంవత్సరాల లోపు పిల్లలందరికి పోషక విలువలు కలిగిన పదార్ధాలను అందించి వారిని వైద్యుల సమక్షంలో ఆరోగ్య పరీక్షలు చేపడుతున్నట్లు కేంద్రం టీచర్ శోభారాణి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కేంద్రం ఇంచార్జీ వైద్యురాలు రాధ పాల్గొన్నారు.



# బాలిక కిడ్నాప్ యత్నం

**- సంవత్సర కాలంగా పెళ్లి చేసుకోవాలని వేధింపులు**

**- బాలిక కుటుంబ సభ్యుల రాకతో తప్పించుకున్న యువకుడు**

చందుర్తి, ప్రభాతవార్త.

తనను పెళ్లి చేసుకోవాలంటూ సంవత్సర కాలంగా వేధించడంతోపాటు సోమవారం ఉదయం బాలిక పాఠశాలకు వెళ్తుండగా, కిడ్నాప్ చేసేందుకు యత్నించగా, విషయం తెలుసుకున్న బాలిక కుటుంబ సభ్యుల రాకతో సదరు యువకుడు మరో యువకునితో కలిసి కారులో పరారైన సంఘటన చందుర్తి మండలం ఆశిరెడ్డిపల్లి గ్రామ శివారులో జరిగింది. పోలీసుల, గ్రామస్తుల కథనం ప్రకారం తిమ్మాపూర్ గ్రామానికి చెందిన 13 సంవత్సరాల బాలికను కొడిమ్యాల మండలంలోని ఓ గ్రామంకు చెందిన సతీష్ అనే యువకుడు గత కొంత కాలంగా చందుర్తి మండలం ఆశిరెడ్డిపల్లి గ్రామంలో కూలి పని చేస్తూ ఉంటున్నాడు. బాలిక ఉదయం పాఠశాలకు వెళ్తుండగా, ఆశిరెడ్డిపల్లి గ్రామ శివారులో మరో యువకునితో కారులో వచ్చిన సతీష్ బాలికను చెంపపై కొట్టి తనను పెళ్లి చేసుకోవాలని, లేకపోతే చంపేస్తానంటూ బెదిరించడంతోపాటు కిడ్నాప్ చేసేందుకు యత్నించగా, బాలిక ఒక్కసారిగా కేకలు వేస్తూ రోధించడంతో అటు వైపు వచ్చిన ఓ యువకుడు కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు అక్కడికి చేరుకోవడంతోనే కారులో పరారైనట్లు తెలిపారు. ఈ సంఘటనపై బాధిత బాలిక తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఫోక్సో చట్టం కింద కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు చందుర్తి సిఐ వెంకటేశ్వర్లు, ఎస్ఐ బాబు తెలిపారు.

## తాటిచెట్టు పై నుండి పడి గీత కార్మికునికి గాయాలు

ఎలిగేడు, ప్రభాతవార్త :



ఎలిగేడు మండలం ముప్పిరితోట గ్రామానికి చెందిన రంగు కొమురయ్యగౌడ్(55) ఆదివారం తన విధుల్లో భాగంగా తాటి చెట్టు ఎక్కి మోకు జారీ ప్రమాదవశాత్తు జారి పడడంతో తలకు చేతులకు తీవ్ర గాయాలయ్యాయి. తోటి కార్మికులు వెంటనే ఆసుపత్రికి తరలించారు. గీతా కార్మికుని ప్రభుత్వం ఆదుకోవాలని గౌడ సంఘం అధ్యక్షుడు పూరెల్ల మొండయ్య కోరారు.

## అతిగా మద్యం సేవించి వాహనం నడిపిన కేసులో ఒకరికి 8 రోజుల జైలు శిక్ష

జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :

మద్యం సేవించి వాహన నడిపిన కేసులో ఒకరికి 8 రోజుల జైలు శిక్ష విధిస్తూ స్పెషల్ జ్యూడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ సెకండ్ క్లాస్ గంప కరుణాకర్ తీర్పునిచ్చారు. ట్రాఫిక్ ఎస్సై రాంచంద్రం తెలిపిన వివరాల ప్రకారం కొరవేని పెద్దిరాజు, వయస్సు 38 సంవత్సరాలు పాత గూడూరు కరీంనగర్‌కి చెందిన వ్యక్తి అతిగా మద్యం సేవించి వాహనం నడిపినందుకు అతనిపై కేసు నమోదు చేసి సంబంధిత కోర్టులో హాజరు పరచగా న్యాయమూర్తి 8 రోజుల జైలు శిక్ష విధించడం జరిగింది. మద్యం సేవించి వాహనాలు నడపడం వలన రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోతున్నారు. మీ అజాగ్రత్త చర్య వలన మీరే కాకుండా అవతలివారి ప్రాణాలు పోవడానికి కూడా బాధ్యులు అవుతున్నారు కావున మద్యం సేవించి వాహనాలు నడపకండి ట్రాఫిక్ రూల్స్ పాటించాలని ఎస్సై సూచించారు.

## వీణవంక వైన్ షాప్ లో చోరీ

వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండల కేంద్రంలోని నర్సింగాపూర్ ప్రధాన రహదారిలో గల నల్ల పోచమ్మ వైన్ షాప్ లో ఆదివారం రాత్రి గుర్తు తెలియని వైన్ షాప్ వెనుక నుండి చొరబడి 35వేల విలువ గల మద్యం బాటిళ్ళు, షాప్ లో గల డిబిఆర్ ను బ్రాండీ షాప్ పక్కనే గల వెంకట రమణ ఐరన్ దుకాణం ముందు షట్టర్ లేపి లోపలికి ప్రవేశించి సిసి కెమెరాలు కట్ చేసి డివిఆర్‌ను దొంగలించుకపోయారన్నారు. దొంగలించుకుపోయిన సొమ్ము రూ. 45వేలు ఉంటుందని, బ్రాండీ షాప్ యజమాని దాసం రఘుపతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తోట తిరుపతి తెలిపారు.

## ఐటిఐలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

పెద్దపల్లి ప్రభుత్వ ఐటిఐలో ఆగస్టు 2024-25వ విద్యా సంవత్సరంలో మిగిలి ఉన్న సీట్లకు వాక్ ఇన్ ప్రవేశాలకు ఈ నెల 28 ఉదయం 11గంటల వరకు ఆన్‌లైన్‌లో వెబ్‌సైట్ నందు దరఖాస్తు చేసుకోవాలని పెద్దపల్లి ప్రభుత్వ ఐటిఐ ప్రిన్సిపాల్ బుసిరెడ్డి వెంకట్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ముందు విడతలలో దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు ఆప్షన్స్ ఉంచుకొని నేరుగా ఒరిజినల్ సర్టిఫికేట్లతో హాజరు కావాలని, కొత్తగా దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు అప్లికేషన్ ఫారం, ఒరిజినల్ సర్టిఫికేట్లతో ఈ నెల 25 నుంచి 28 వరకు ప్రతి రోజు 11గంటల లోపు ప్రభుత్వ ఐటిఐ పెద్దపల్లిలో హాజరు కావాలని సూచించారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగ పరుచుకోవాలని ఆయన తెలిపారు.

## ఆగి ఉన్న లారీని ఢీకొని వ్యక్తి మృతి

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



పట్టణంలోని ఏసుకొనిగుట్ట ప్రాంతానికి చెందిన ఓ వ్యక్తి ఆగి ఉన్న లారీని ఢీకొని మృతి చెందినట్టు పోలీసులు తెలిపారు. ఆయన వివరాల ప్రకారం పట్టణానికి చెందిన పెంట ముక్కయ్య (47)అనే వ్యక్తి తన టీవీఎస్ ఎక్స్ఎల్ ఏపీ 15ఎక్స్ 2518పై ఎస్ఎఫ్ఎస్ స్కూల్ నుండి కోరుట్ల వైపు వస్తుండగా జీవన్ గార్డెన్ వద్ద ఆగి ఉన్న లారీని ఎదురుగా ఢీకొని తలకు తీవ్ర గాయాలయ్యాయి. గాయాలైన వ్యక్తిని ఆస్పత్రికి తరలించే క్రమంలో మృతి చెందినట్లు పోలీసులు వివరించారు. మృతుని కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపడుతున్నారు.

### వివాహిత ఆత్మహత్య...

## అనాధలు అయిన పిల్లలు

మానకొండూర్, ప్రభాతవార్త :

మానకొండూర్ మండల కేంద్రానికి చెందిన ప్రహర్ష(24)అనే వివాహిత ఆత్మహత్య చేసుకొని మృతిచెందినట్లు మానకొండూర్ సీఐ స్వామి సోమవారం తెలిపారు. పోలీసులు, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం మానకొండూర్ గ్రామానికి చెందిన కొండ్ర ప్రహర్ష భర్త కొండ్ర పవన్‌కళ్యాణ్ పదిమాసాల క్రితం ఆత్మహత్య చేసుకొని మృతిచెందాడు. కుటుంబ పోషణ కోసం కరీంనగర్‌లోని ట్రాక్టర్ షోరూంలో పనిచేసుంటూ ఇద్దరు పిల్లలను పోషించుకుంటుంది. సోమవారం ఉదయం బహిర్భూమికి వెళ్తున్నాని చెప్పి ప్రహర్ష వెళ్లి తిరిగి ఇంటికి రాకపోవడంతో అనుమానం వచ్చిన కుటుంబ సభ్యులు వెతకగా వ్యవసాయ బావిలో మృతదేహం కనిపించింది. నాడు తండ్రి, నేడు తల్లి ఇద్దరు ఆత్మహత్య చేసుకొని మృతిచెందగా ఇద్దరు పిల్లలు అనాధలు అయ్యారు, తల్లి మృతిచెందిన విషయం తెలుసుకున్న ఇద్దరు పిల్లలు రోదనలు స్థానికులను కంటతడి పెట్టించాయి. ఆత్మహత్యపై పలు అనుమానాలు ఉన్నట్లు మృతురాలి సోదరి పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు సీఐ తెలిపారు.

## గొల్లపల్లి ఉడిపి హోటల్ యజమాని అనారోగ్యంతో మృతి

గొల్లపల్లి, ప్రభాతవార్త :



గొల్లపల్లి మండల కేంద్రంలో గత ముప్పై సంవత్సరాలుగా ఉడిపి హోటల్ నిర్వహిస్తున్న యజమాని మంజునాథ్ గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతుండగా కర్ణాటక రాష్ట్రం ఉడిపి జిల్లాలోని స్వగ్రామంలో సోమవారం మృతి చెందాడు. అందరిని ఎంతో ఆప్యాయంగా పలకరించే మంజునాథ్ మృతి పట్ల గొల్లపల్లి మండల మాజీ ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు ఆయన జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. వారి కుటుంబ సభ్యులకు సంతాపం తెలిపారు. ఆయన మరణవార్త తెలిసిన వెంటనే కుటుంబ సభ్యులు కర్ణాటకకు తరలివెళ్లారు.

## ప్రజావాణి ధరఖాస్తులు సత్వరమే పరిష్కరించాలి

ములుగు జిల్లా, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త :

ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి అధిక ప్రాధాన్యం ఇచ్చి సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్., అధికారులను ఆదేశించారు. కలిసి దరఖాస్తులను స్వీకరించారు.

### నేరాలు-దారుణాలు

## మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు

**- 71 మందికి జరిమానా విధించిన ఎస్ఐ రాజు**

వేములవాడ, ప్రభాతవార్త.



మద్యం సేవించి వాహనాలు నడిపితే జరిమానాతోపాటు జైలు శిక్ష తప్పదని ట్రాఫిక్ ఎస్ఐ రాజు అన్నారు. వేములవాడ పట్టణంలో నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్‌లో 71 మంది పట్టుబడ్డారు. వారందరికీ కౌన్సెలింగ నిర్వహించి, జరిమానా వేశారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్ఐ రాజు మాట్లాడుతూ పట్టణంలో ప్రతి రోజు డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహిస్తామని తెలిపారు. మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు.

## దారి దోపిడీకి పాల్పడ్డ ముగ్గురి అరెస్టు

ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త :



ఇబ్రహీంపట్నం మండలం పోలీస్ స్టేషన్ పరిధిలోని బండ లింగాపూర్ వద్ద ఈ నెల 21న రాత్రి 11.40 గంటల సమయంలో ఆర్మూర్ వైపు నుండి మొక్కల లోడుతో ఉన్న ఐచర్ వ్యాన్ డ్రైవర్ సుధాగోని గంగాధర్ గౌడ్‌పై దాడిచేసి రూ. 5000, సెల్‌ఫోన్ దోపిడి చేసి ముగ్గురు నిందుతులను సోమవారం అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచినట్లు మెట్‌పల్లి డిఎస్పి ఉమామహేశ్వరరావు తెలిపారు. ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్‌లో నిందితులను అరెస్టు చూపి వివరాలు వెల్లడించారు. మేడిపల్లికి చెందిన ఏనుగు వంశీ, మెట్పల్లికి చెందిన బైండ్ల వేణు, బండలింగాపూర్‌కు చెందిన కైరా వెంకటేష్ అలియాస్ రవి గౌడ్‌లు బాధితుని వద్ద సెల్‌ఫోన్, రూ. 5000 లాక్కొని ఎవరికైనా చెబితే చంపుతామని బెదిరించారన్నారు. వారి వద్ద గల పల్సర్ బైక్ కవర్లో 200 గ్రాములు గంజాయి ప్యాకెట్ స్వాధీనపరచుకొని బైకు, డబ్బులను, సెల్‌ఫోన్లను గంజాయిని స్వాధీనం చేసుకున్నామన్నారు. నేరస్తులను 48 గంటలలో పట్టుకున్న సిఐ నిరంజన్ రెడ్డి, ఎస్ఐ అనిల్, కిరణ్ కుమార్‌లను పోలీస్ సిబ్బంది గంగారాం, చైతన్యలను అభినందించారు.

## ఇంటి నిర్మాణం విషయంలో ఘర్షణ

**- వ్యక్తిపై కేసు నమోదు**

చందుర్తి, ప్రభాతవార్త.



చందుర్తి మండల కేంద్రంలో ఓ వ్యక్తి వికృత చేష్టలు చర్చనీయాంశంగా మారాయి. బాధితులు, పోలీసుల కథనం ప్రకారం చందుర్తికి చెందిన మర్రి రమేష్ ఇంటి పక్కన పోతరాజు రవి నివసిస్తున్నాడు. మర్రి రమేష్ ఇంటి నిర్మాణం కోసం ఇసుక సామాగ్రి ఆరు బయట ఉంచాడు. ఈ క్రమంలో శనివారం రాత్రి పోతరాజు రవి ఇసుక తొలగించాలని దుర్భాషలాడాడు. వెకిలి చేష్టలు చేస్తూ అసభ్యంగా ప్రవర్తించాడు. గొడ్డలి పట్టుకొని ఇంటి మీదకు వెళ్లేందుకు ప్రయత్నించగా, అక్కడున్న వారు అడ్డుకున్నారు. మీరు నన్నేం చేయలేరంటూ పరుష పదజాలంతో దూషించాడు. సదరు వీడియో సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారమైంది. బాధితుల ఫిర్యాదు మేరకు రవిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ బాబు తెలిపారు. ఇది ఇలా ఉండగా, తనపై దాడికి పాల్పడ్డాడని రమేష్‌పై రవి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు.

# ప్రైమరీ స్కూల్‌లో మధ్యాహ్న భోజనం పరిశీలన

కోరుట్ల అర్బన్, ప్రభాతవార్త



పట్టణంలోని అంబేడ్కర్ నగర్‌లో గల ప్రైమరీ స్కూల్‌లో విద్యార్థుల కోసం ప్రతి రోజు ప్రభుత్వం మధ్యాహ్న భోజనం ప్రవేశపెట్టినందున అట్టి మధ్యాహ్న భోజన పథకాన్ని వార్డు కౌన్సిలర్ మోర్తాడ్ లక్ష్మీనారాయణ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైమరీ స్కూల్‌లో చదువుతున్న విద్యార్థులంతా పేద కుటుంబంలో నుండి వచ్చిన వారి ఉన్నారని, వారిని కంటికి రెప్పలా కాపాడుకోవడం తమ బాధ్యతన్నారు. భోజన విషయంలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా నాణ్యమైన వస్తువులతో పౌష్టిహాకరమైన ఆహారంను అందించాలని సూచించారు. విద్యార్థులు విద్యతో పాటూ క్రీడల్లో సైతం రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు బలిజ రాజరెడ్డి, ప్రధానోపాధ్యాయులు గ ంద్ర మధుసూదన్‌రావు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదకరంగా మారిన కండ్లపల్లి రోడ్డు

### - నిర్మాణం పనులు చేపట్టాలని ఎమ్మార్పిఎస్ డిమాండ్

జగిత్యాల రూరల్,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా రూరల్ మండలం కండ్లపల్లి గ్రామానికి వెళ్లే దారిలో ఉన్నటువంటి రైతు చౌరస్తా వద్ద రోడ్డు పూర్తిగా చెడిపోవడంతో వర్షపు నీరు చేసి బురదగా మారడంతో ప్రమాదాలకు అడ్డాగా మారింది.జగిత్యాల నుండి రాయికల్ నిర్మల్‌కు ఈ దారిలో అత్యధిక సంఖ్యలో వాహనాలు ఈ దారిలోనే వెళ్తాయి.అలాగే అంబెల్స్ కూడా ఈ దారిలోనే వెళుతుంది.కండ్లపల్లి గ్రామంలో మోడల్ స్కూల్ కూడా ఉండడం వలన అత్యధిక సంఖ్యలో వాహనాలు ఈ దారిలోనే వెళ్తూ ఉంటాయి.అలాంటి ఈరోడ్డు పూర్తిగా చెడిపోవడంతో నిరంతరం ప్రమాదాలు జరుగుతున్నాయి.ఈ దారి నుండి వెళ్లే ఆటోలు కూడా రోడ్డు వలన రిపేరు కావడం వల్ల ఆటో డ్రైవర్లకు 3 వేల నుండి 5 వేల వరకు రిపేర్లకు ఖర్చులు అవుతున్నాయని వచ్చే ఆటో కిరాయిలు డబ్బులు పూర్తిగా ఆటో రిపేర్‌కు అవుతున్నాయి.స్కూల్ చిన్న పిల్లలకు గాయాలు అవుతున్నాయని,రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు.ఎమ్మెల్యే సంజయ్ కుమార్,ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డికి రోడ్డు కనబడట్లేదా అని ప్రశ్నించారు.రోడ్డు పనులు చేపట్టని యెడల పరిసర గ్రామాల ప్రజలను చైతన్యం చేసి కలెక్టరేట్ ముట్టడికి పిలిపిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో యంయెస్పీ జిల్లా అధ్యక్షులు దుమాల గంగారాం ఎమ్మార్పిఎస్ జిల్లా అధ్యక్షుడు సురుగు శ్రీనివాస్,జిల్లా అధికార ప్రతినిధి బెజ్జంకి సతీష్,ఉపాధ్యాక్షులు బోనగిరి కిషన్,సీనియర్ నాయకులు దుమాల గంగారాం,నియోజకవర్గం కో ఇంచార్జీ బోడేటి సునీల్,స్థానిక గ్రామాల ప్రజలు ఆటో డ్రైవర్లకు తదితరులు పాల్గొన్నారు.




## పంట పొలాలను పరిశీలించిన ఎఈఓ

కోరుట్ల రూరల్,ప్రభాతవార్త:



మండలంలోని అయా గ్రామాల్లో పంట పొలాలను వ్యవసాయ అధికారి నాగమణి పరిశీలించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ వాతావరణ పరిస్థితుల వలన వరిలో సుడిదోమ ఎక్కువగా కనిపించినట్లయితే ఏసి ఫేట్ 1.5 గ్రా, డైనోటెఫూర్యన్ 0.4 గ్రాముల మందును లీటర్ నీటిలో కలిపి కాండం తడిచే విధంగా పిచికారి చేయాలని రైతులకు సూచించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు ఫెమీనా,నరేష్,శ్రీహరి, రాఘవేంద్ర,రైతులు పాల్గొన్నారు.

## బీజేపీ సభ్యత్వ నమోదు

కథాలపూర్, ప్రభాతవార్త



మండలంలోని భూషణ్‌రావుపేట్ గ్రామంలో బూత్ కమిటీ సభ్యులతో బీజేపీ సభ య్త్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. మండలంలో సుమారు 15వందల మంది సభ్యులు ఇప్పటికీ బీజేపీలో చేరారని, రానున్న రోజుల్లో 8వేల 5వందల మంది సభ్యులను బూత్ కమిటీ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించి సభ్యులను చేర్చుకొని వికసిత్ భారత్ నిర్మాణంలో భాగంగా నరేంద్ర మోదీ ప్రభుత్వానికి అండగా ఉంటామని కిసాన్ మోర్చ జిల్లా అధ్యక్షుడు కొడిపెల్లి గోపాల్‌రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షుడు కంటె సత్యనారాయణ, బీజేపీ నాయకులు ప్రవీణ్, ప్రతాపరెడ్డి, ప్రేమ్‌సాగర్, సాయిగౌడ్, రాము తదితరులు పాల్గొన్నారు.

## పబ్లిక్ టాయిలెట్స్‌ను శుభ్రపరిచిన ఆటో డ్రైవర్లు

కోరుట్ల, ప్రభాతవార్త



స్వచ్ఛతా హీ సేవా 2024లో భాగంగా ఆటో యూనియన్ సంఘంలోని 50మంది సభ్యులు టాయిలెట్ పరిసర ప్రాంతాలను శుభ్రం చేశారు. పట్టణంలోని ప్రజలు, పరిసర ప్రాంతాల నుండి కోరుట్ల పట్టణానికి వచ్చే వారు పబ్లిక్ టాయిలెట్స్‌ను ఉపయోగించుకొని కోరుట్ల పట్టణాన్ని బహిరంగ మలమూత్ర విసర్జన లేని పట్టణంగా మార్చడం కొరకు సహకరించాలని మున్సిపల్ కమీషనర్ బట్టు తిరుపతి కోరారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి సానిటరీ ఇన్స్‌పెక్టర్ అశోక్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ గోనెల మహేష్, ఆటో యూనియన్ సభ్యులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## సౌత్‌జోన్ బాక్సింగ్‌లో జగిత్యాల విద్యార్థుల ప్రతిభ

జగిత్యాల రూరల్,ప్రభాతవార్త :

తమిళనాడులోని చెంగలపట్టులో జరిగిన సౌత్ జోన్ బాక్సింగ్ పోటీలలో జగిత్యాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు.ఈనెల 21 నుండి మూడు రోజుల పాటు జరిగిన బాక్సింగ్ పోటీలలో లక్ష్మీపూర్ గ్రామంలోని ప్రజ్ఞ గ్లోబల్ సిబిఎస్సీ స్కూల్ విద్యార్థులు హేమ హాసిని అనే విద్యార్థినికి సిల్వర్ మెడల్ రాగా జాతీయస్థాయి బాక్సింగ్ పోటీలకు ఎంపికైంది.అదే విధంగా ఎనిమిదవ తరగతికి చెందిన దుగ్యాల రాఘవ్ 9వ తరగతికి చెందిన సాకేత్ సాయి మణి అమాన్‌లుబాక్సింగ్ పోటీలలో ప్రతిభ కనబరిచారు.వీరిని పాఠశాల చైర్మన్ అనిల్ ప్రిన్సిపల్ మనోజ్ బాక్సింగ్ కోచ్ వంశీకృష్ణలు అభినందించారు.



## నూతన కార్యవర్గానికి ఘన సన్మానం

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



విశ్వవయోవృద్ధుల సంక్షేమ సేవా సంఘం ఆధ్వర్యంలో కోరుట్ల పద్మశాలీ కులోన్నతి సంక్షేమ సంఘం, యువత కార్యవర్గాన్ని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు సంఘ అభివృద్ధికి, సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పద్మశాలీ సంఘ అధ్యక్షుడు గుంటుక ప్రసాద్, వయోవృద్ధుల సంక్షేమ సంఘ నాయకులు కొక్కుల గంగాధర్, నాయకులు శంకర్, లక్ష్మీపతి, సాంబయ్య, ప్రసాద్, అశోక్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రంలో అక్షరాభ్యాసం

జగిత్యాల రూరల్,ప్రభాతవార్త :



జగిత్యాల మండలం రూరల్ గ్రామం జాబితాపూర్ గ్రామంలో సోమవారం ఐసిడిఎస్ పొలాస సెక్టార్ రెండో సెంటర్ ఆధ్వర్యంలో పోషక ఆహార మహోత్సవాల కార్యక్రమంలో భాగంగా అంగన్వాడీ కేంద్రంలో అక్షరాభ్యాసం అన్న ప్రసన్న కార్యక్రమాన్ని చేపట్టారు.అనంతరం పిల్లలకు చిత్రాలను చూపించడం కథలు చెప్పించడం బొమ్మలు వేయించడంలో అవగాహన కల్పించారు.వివిధ పోషక పదార్థాలు ఆ కూరలు కూరగాయలు ఒక సమూహంగా ఏర్పరిచి వీళ్లకు అర్థమయ్యే విధంగా వాటిని గూర్చి వివరించడం జరిగింది.తల్లులకు పిల్లల పెరుగుదల వారికి అవసరమయ్యే పోషకాలు గురించి బాలామృత పోషకాహారంపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## అక్రమ అరెస్టులను ఖండిస్తున్నాం

కోరుట్ల అర్బన్, ప్రభాతవార్త

రాష్ట్రంలో దిగజారిన వైద్య, ఆరోగ్య పరిస్థితులపై త్రిసభ్య కమిటీలో భాగంగా తాటికొండ రాయ్య అధ్యక్షతన హైదరాబాద్‌తో పాటూ రాష్ట్రంలోని పలు ఆస ్రతులు సందర్శించి ప్రభుత్వానికి నివేదిక ఇవ్వనున్న భాగంగా ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్, మాజీ ఎమె ్మల్యే మెతుకు ఆనంద్, మాజీ ఉప ముఖ్యమంత్రి తాటికొండ రాజయ్యలను అరెస్టులను ఖండిస్తున్నామని బీఆర్ఎస్ నాయకులు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అక్రమ అరెస్టులు చేస్తూ ఒంటెద్దు పోకడకు పోతుందని, బీఆర్ఎస్ నాయకులు ఆస్పత్రికి సందర్శనకు వెళ్తే ఎందుకు అరెస్ట్ చేయాలో వివరణ ఇవ్వాలన్నారు. ఈ సమావేశంలో నాయకులు దారిశెట్టి రాజేష్, చీటి వెంకట్రావ్, ఫహీం, వనతడుపుల అంజయ్యలతో పాటూ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# తిరుమల లడ్డూ ప్రసాదంలో కల్తీ చేసిన వారిని శిక్షించాలి

**బిజెపి సీనియర్ నాయకులు**

**ముదుగంటి రవీంధర్‌రెడ్డి**

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :



తిరుమల లడ్డూ ప్రసాదంలో జంతువుల కొవ్వుతో చేసిన నెయ్యిని వాడడంపై నిరసన వ్యక్తం చేస్తూ నిందితులను శిక్షించాలని కోరుతూ జగిత్యాల నుండి కొండగట్టు దేవస్థానం వరకు చేపట్టిన పాదయాత్రలో బిజెపి రాష్ట్ర సీనియర్ నాయకులు ముదిగంటి రవీంధర్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ తిరుమల పవిత్రతను కాపాడాలంటూ దేశ వ్యాప్తంగా పెద్ద ఎత్తున హిందు బంధువులు నిరసనలు వ్యక్తం చేస్తున్నారని అన్నారు. తిరుమల లడ్డూ ప్రసాదం అపవిత్రం కావడానికి కారణమైన నిందితులను కఠినంగా శిక్షించాలంటూ డిమాండ్ చేశారు. మార్కెట్‌లోని శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయం నుండి కొండగట్టు వరకు పాదయాత్ర చేస్తున్న మానాల నటరాజ్,సత్తా సతీష్,అడ్డగట్ల పరంధం,సాయి తదితరులకు ధన్యవాదాలు తెలిపారు. స్వామి వారి లడ్డు ప్రసాదంలో ఆవు,పంది కొవ్వులు,చేప నూనెలు వంటి పదార్థాలతో ప్రసాదం అపవిత్రం జరిగినందుకు వెంకటేశ్వర స్వామి వారికి ఆవేదన వ్యక్తం చేస్తూ క్షమాఫణలు కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ జీఆర్ దేశాయ్,ఎసిఎస్ రాజు,మానాల కిషన్. అంకర్ సుధాకర్,ఠాకూర్ కిషోర్‌సింగ్,బడే శంకర్,మదిశెట్టి మల్లేశం,లక్ష్మరెడ్డి,బండారి మల్లికార్జున్,ఎర్ర శ్రీను,వేముల సంతోష్,జిట్టవేని అరుణ్‌కుమార్ ,గజోజు సంతోష్,కాచం గణేష్,మామిడాల రాములు,బిట్టు,సత్తి,పులి శ్రీధర్,పాదయాత్ర సభ్యులు కటకం శేఖర్,పోరుకంటి సాయికృష్ణ, పోలుసురి రమేష్,ధ్యావనపల్లి రమేష్, తుమ్మనపెల్లి రంజిత్,రంగు శేఖర్,శివనక భరత్ హిందూ బంధువులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ఎస్‌విలో డిజిటల్ మార్కెటింగ్‌పై అవగాహన సదస్సు

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఎన్ఎస్‌వి డిగ్రీ కళాశాలలో ఫైనల్ ఇయర్ చదువుతున్న విద్యార్థులకు ప్రత్యేకంగా ఐటిఎంబి స్కూల్ వారి ఆధ్వర్యంలో ప్రస్తుత పోటీ ప్రపంచంలో డిజిటల్ మార్కెటింగ్ యొక్క ఆవశ్యకతను డిజిటల్ మార్కెటింగ్‌లో ఉన్న ఉద్యోగ అవకాశాలను డిజిటల్ మార్కెటింగ్‌లో ఉద్యోగ సాధనకు కావాల్సిన స్కిల్స్‌ను ప్రత్యేకంగా విద్యార్థులకు పిపిటి ప్రజెంటేషన్ ద్వారా అందించడం జరిగింది. ఫైనల్ ఇయర్ చదువుతున్న విద్యార్థులకు ఇలాంటి సెమినార్స్ అందించడం ద్వారా డిగ్రీ ఫైనల్ ఇయర్ పూర్తి చేయగానే వారి లక్ష్యం ఉద్యోగ సాధనపై ఉండాలని డాక్టర్ కృష్ణమోహన్‌రావు,ఐటిఎంబి స్కూల్ మేనేజర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్కే అండ్ ఎన్ఎస్‌వి విద్యాసంస్థల చైర్మన్ యాద రామకృష్ణ,అకాడమిక్ డైరెక్టర్ శ్రీపాద



నరేష్,ప్రిన్సిపల్ గోపు మునీంధర్‌రెడ్డి, మల్లికార్జున్,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# పోషణమాసం సమతుల్య ఆహారం



జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :

మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సోమవారం జగిత్యాల ప్రాజెక్టు,అర్బన్-2 సెక్టార్,ఉప్పరపేట అంగన్వాడీ సెంటర్‌లో పోషణ మాసం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతిలక్ష్మణ్ హాజరుకావడం జరిగింది. మున్సిపల్ చైర్‌పర్సన్ మాట్లాడుతూ గర్బిణీలు,బాలింతలు,కిశోర బాలికలు రక్తహీనత లేకుండా సమతుల్య ఆహారం తీసుకోవాలని,రోజు ఆహారంలో తక్కువ ధరలు ఎక్కువ పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలు ఆకుకూరలు కూరగాయలు పండ్లు పల్లీలు బెల్లం బీట్‌రూట్ మునగా ప్రత్యక్ష ప్రదర్శన ద్వారా ఏర్పాటు చేసి తల్లులకు అవగాహన కలిగించనైనది. ఐరన్ టాబ్లెట్స్ వేసుకోవాలని అన్నారు. పిల్లల బరువులు,ఎత్తులు కొలిపించి పిల్లలు బరువు తగ్గ ఎత్తు,ఎత్తుకు తగ్గ బరువు ఉన్నారా లేని అడిగి తెలుసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గర్భవతులకు శ్రీమంతాలు ఆరు నెలలు దాటిన పిల్లలకు అన్నప్రసన్న కార్యక్రమాలు నిర్వహించి వాటిపైన అవగాహన కలిగించినది. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ సిడిపివో మమత,గర్భవతులు బాలింతలు తల్లులు పిల్లలు అంగన్వాడీ టీచర్లు,ఆయాలు ఎఎన్ఎంలు,ఆశలు పాల్గొన్నారు.

# మాజీ శాసనసభ్యుల సమస్యలపై మంత్రికి విన్నమించిన మాజీ మంత్రి రాజేశంగౌడ్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

హైదరాబాద్‌లోని మినిస్టర్ కోటర్స్‌లో శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్‌బాబును సోమవారం మాజీ మంత్రి జి.రాజేశంగౌడ్ కలిసి మాజీ శాసనసభ్యులు సమస్యల పట్ల చర్చించడం జరిగింది. ఇటీవల మాజీ శాసనసభ్యుల తరపున ముఖ్యమంత్రిని కలిసి శుభాకాంక్షలు తెలిపినప్పుడు మరొకసారి ముఖ్యమంత్రిని కలుద్దామని మాజీ శాసనసభ్యుల సంఘం తీర్మానించడం జరిగింది. ఈ విషయం మంత్రితో వివరించడం జరిగింది. ఇందుకు మంత్రి శ్రీధర్‌బాబు సానుకూలంగా ప్రతి



స్పందించారు. త్వరలోనే ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ఆపాయింట్మెంట్‌ను ఖరారు చేస్తానని మాజీ మంత్రి జి.రాజేశంగౌడ్‌కు హామీ ఇచ్చారు.

# ఎమ్మెల్యే డా.సంజయ్ అరెస్టును వ్యతిరేకిస్తూ నిరసన తెలిపిన బిఆర్ఎస్ నాయకులు

భీమారం,ప్రభాతవార్త :



బిఆర్ఎస్ పార్టీ తరపున మాజీ ఎమ్మెల్యే రాజయ్య అధ్యక్షతన తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో గత రెండు నెలలుగా సంభవిస్తున్న మరణాలపై అధ్యాయనానికి ఏర్పాటు చేసిన ముగ్గురు కమిటీ మెంబర్లలో ఒకరు మెట్‌పల్లి ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ ఉస్మానియా ఆసుపత్రి సందర్శనకు వెళ్తే లోపలికి వెళ్లకుండా ఆసుపత్రి ముందే అరెస్టు చేయడం దారుణమని వారి అరెస్టును నిరసనగా భీమారం మండల కేంద్రంలో బిఆర్ఎస్‌పార్టీ ఆధ్వర్యంలో నిరసన తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో పార్టీ సోషల్ మీడియా మండలం ఇంచార్జీ లక్ష్మణ్,సీనియర్ నాయకులు నాంచారి రాజేంధర్,మధుకర్‌రావు,బాలసాని మారుతి,చెక్కపల్లి రఘు,మాజీ సర్పంచ్,అంగడి ఆనంద్, నర్సయ్య,రఫీ, రాకేష్,రామానుజం,అరిషలా వెంకటేష్,ఎండి సలీమ్,శనిగారపు స్వామి,తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త

## నూతన బిర్యానీ రెస్టారెంట్ ప్రారంభించిన ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా కేంద్రంలోని రూరల్ పోలీస్ స్టేషన్ ఎదురుగా లతీఫ్ బాయ్ నూతన ఆర్‌బి బావర్చి రెస్టారెంట్ ప్రారంభించి లతీఫ్‌కు వారి బ్రదర్స్‌కు యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపిన పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి. తాటిపర్తి రాంచంద్రరెడ్డి,వారి వెంట మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతిలక్ష్మణ్,మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ విజయలక్ష్మి దేవేంధర్‌రెడ్డి,పిసిసి ఆర్గనైజింగ్ సెక్రెటరీ బండ శంకర్,మాజీ చైర్మన్ నాగభూషణం,కౌన్సిలర్ దుర్గయ్య,మైనార్టీ ప్రెసిడెంట్ బారిబాయ్,సీనియర్ కాంగ్రెస్‌నాయకులు మండల నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## విద్యా వాలంటీర్ల నియామకం చేపట్టాలి

ధర్మపురి,ప్రభాతవార్త :



ప్రభుత్వం విద్యా వాలంటీర్ల నియామకాన్ని చేపట్టాలని ఉపాధ్యాయుల కొరత ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో వారిని నియమించాలని టిఆర్టీఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్షుడు తొంగూరి సురేష్ డిమాండ్ చేశారు. ధర్మపురి మండలంలోని వివిధ ప్రభుత్వ పాఠశాలలను సోమవారం ఆయన సందర్శించారు. ఈ సందర్బంగా సురేష్ మాట్లాడుతూ ప్రభుత్వం ఉపాధ్యాయులను సర్దుబాటు చేయాలని ఉత్తర్వులు జారీ చేసిందని కానీ పూర్తిస్థాయిలో ఉపాధ్యాయులను సర్దుబాటు చేయడం సాధ్యం కాదని పేర్కొన్నారు. ప్రతి ప్రాథమిక పాఠశాలలో కనీసం ఇద్దరు ఉపాధ్యాయులు ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. దసరా పండుగలోపు ఉపాధ్యాయ పెన్షనర్లందరికీ డిఎలు మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిఆర్టీఎఫ్ బాధ్యులు విజయానందరావు,దాసరి భీమయ్య,బండారి సతీష్,కాసర్ల వెంకటరమణ,మెరుగు రమేష్,నితిన్, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఉప ముఖ్యమంత్రిని కలిసిన మాజీ మంత్రులు

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

మాజీ ఉప ముఖ్యమంత్రికి ఈ.కృష్ణమూర్తిని హైదరాబాద్ ఎమ్మెల్యే కాలనీలో ఉన్న ఆయన నివాసంలో మాజీ మంత్రి జి.రాజేశంగౌడ్ కలవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఉప ముఖ్యమంత్రి మాజీ మంత్రి కాసేపు ముచ్చటించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాత జ్ఞాపకాలను ఉప ముఖ్యమంత్రిలకు మాజీ మంత్రి గుర్తు చేయడం జరిగింది.

## ఈనెల 26న జిల్లా ఫుట్ బాల్ ఎంపిక పోటీలు

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లా కేంద్రంలోని వివేకానంద మినీ స్టేడియంలో జిల్లాస్థాయి అండర్ 14,అండర్ 17 బాల బాలికల ఫుట్‌బాల్ ఎంపిక పోటీలు ఈనెల 26 నిర్వహిస్తున్నట్లు జిల్లా విద్యాధికారి బి.జగన్మోహన్‌రెడ్డి తెలిపారు. ఇందులో పాల్గొనే క్రీడాకారులు 26న ఉదయం 9 గంటలకు ఎలిజిబులిటీ ఫారాలతో రిపోర్ట్ చేయగలరని ఎస్‌జిఎఫ్ కార్యదర్శి లక్ష్మి రామ్‌నాయక్ తెలిపారు.

# ఉపాధ్యాయ సర్దుబాటు జీవో పై పునరాలోచన చేయాలి

**టిఎస్‌యుటిఎఫ్ జిల్లాకార్యదర్శి తులసి ఆగమయ్య**

ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త : విద్యార్థుల సంఖ్య ఆధారంగా ఉపాధ్యాయులను సర్దుబాటు చేయడం సరి అయింది కాదు తరగతికి ఒక ఉపాధ్యాయుని చొప్పున నియమించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం విద్యారంగాన్ని నిర్వీర్యం చేయడంలో భాగంగా జీవోను తెచ్చింది. ప్రభుత్వ విద్యాలయాల్లో బడుగు బలహీనవర్గాల, నిరుపేద విద్యార్థులు విద్యను అభ్యసిస్తా ఉన్నారు. వారికి నాణ్యమైన విద్య అందాలంటే విద్యార్థుల సంఖ్య ఆధారంగా కాకుండా తరగతి గదికి ఒక ఉపాధ్యాయయుడు చొప్పున నియమించినప్పుడే ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుంది. నిన్న ప్రభుత్వం ఇచ్చిన జీవోను తక్షణమే వెనక్కి తీసుకొని ప్రభుత్వ విద్యారంగాన్ని ప్రభుత్వం కాపాడాల్సిన బాధ్యత ఎంతైనా ఉంది. మన ఊరు మనబడి, అమ్మ ఆదర్శ పాఠశాల అనే పథకాలతో ప్రభుత్వ పాఠశాలలను ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేయాలని మంచి లక్ష్యంతో ప్రభుత్వం కంకణం కట్టుకుంది. ఇలాంటి సందర్భంలో అసంబద్ధ జీవోలు తెస్తూ గందరగోళానికి గురి చేయొద్దు అని కోరారు. విద్యార్థులకు పాఠశాలలో కనీస అవసరాలు అయిన తరగతి గదుల నిర్మాణం తాగునీటి సౌకర్యం, డిజిటల్ తరగతుల బోధన, ప్రతి పాఠశాలకు ఉచిత కరెంటు సౌకర్యం, పారిశుద్ధ్య కార్మికుల నియామకం తదితర పథకాలతో అభివృద్ధి పథంలో



విద్యారంగాన్ని తీసుకువస్తున్న సందర్భంలో ఉపాధ్యాయుల సర్దుబాటు పేరుతో ఇతర ప్రాంతాలకు పంపినట్లయితే పేద విద్యార్థులకు తీవ్ర నష్టం జరుగుతుందని, నాణ్యమైన విద్య ఎలా అందుతుంది? అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి శ్రీనివాసరావు, మండల అధ్యక్షులు దస్తరి శివకృష్ణ, నాయకులు తిరుపతి నాయక్, అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**మున్సిపల్ కమిషనర్ మోహన్**

మెట్‌పల్లి టౌన్, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త : మున్సిపల్ కమిషనర్ టీ.మోహన్ సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2వరకు స్వచ్ఛత హీ సేవ కార్యక్రమంలో భాగంగా అతి పురాతనమైన శ్రీ చెన్నకేశవ స్వామినాథ వారి పుష్కరిణి (కోనేరు) ప్రజలు, స్వచ్ఛంద సేవ సంస్థలతో సోమవారం క్లీనింగ్ చేయించడం జరిగింది. కమిషనర్‌గారు మాట్లాడుతూ మెట్పల్లిలో అతి పురాతనమైన శ్రీ చెన్నకేశవ స్వామినాథ వారి పుష్కరిణి (కోనేరు) ప్రజలు, స్వచ్ఛంద సేవ సంస్థలతో కలిపి కోనేరు చుట్టూ ఉన్న పిచ్చి గడ్డిని తొలగిస్తూ క్లీనింగ్ చేసి అందులో ఉన్న నీటిలో బ్లీచింగ్ పౌడర్ చల్లడం జరిగిందని శ్రీ చెన్నకేశవ స్వామి దేవాలయం చుట్టూ దాని పరిసరాల్లో క్లీన్ చేయడం జరిగిందని తెలిపినారు. అనంతరం మున్సిపల్ సిబ్బందితో పరిశుభ్రతపై ప్రతిజ్ఞ చేయించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి సానిటరీ ఇన్స్‌పెక్టర్ రత్నాకర్, ఎన్విరాన్‌మెంట్ ఇంజనీర్ విష్ణు, ముజీబ్, అశోక్, నిజాం పాల్గొన్నారు.

మెట్‌పల్లి వార్త
ఇబ్రహీంపట్నం, మల్లాపూర్

# నాణ్యత ప్రమాణాలు పాటించాలి

మెట్‌పల్లి, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త :



మున్సిపల్ కమిషనర్ టి. మోహన్ ఆదేశాలతో నాణ్యత ప్రమాణాలు పాటించని పలు హోటళ్లపై సోమవారం దాడులు నిర్వహించి జరిమానా 4000 వేయించడం అయినది. కమిషనర్ గారు మాట్లాడుతూ హోటల్లుగాని, రెస్టారెంట్లు పరిశుభ్రత నాణ్యత ప్రమాణాలు పాటించకుంటే కఠిన చర్యలు తప్పవని తెలిపినారు. హోటల్స్‌లో ప్లాస్టిక్ కవర్ కాకుండా జూట్ బ్యాగులు వాడాలని తెలిపినారు. కిచెన్ పరిశుభ్రతగా ఉండాలని నూనె రోజుకోసారి మార్చవలెనని ఫ్రిజ్లో పెట్టిన చికెన్ గాని, మటన్ గాని, ఫిష్ కాని వాడరాదని తెలిపినారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ ప్రవీణ్ ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు ముజీబ్ నిజాం నాయక్ పాల్గొన్నారు.

# క్రీడలతో శారీరక ధృడత్వంతో పాటు మానసిక ఉల్లాసం

**- మున్సిపల్ చైర్ పర్సన్ గందె రాధిక**

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:



క్రీడలతో శారీరక ధృడత్వంతో పాటు మానసిక ఉల్లాసం కలుగుతుందని మున్సిపల్ చైర్ పర్సన్ గందె రాధిక తెలిపారు. సోమవారం హుజురాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి పాఠశాలల కబడ్డీ పోటీలను చైర్ పర్సన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...... హుజురాబాద్ ప్రాంతం క్రీడలకు నిలయమని, ఈ ప్రాంతంలో కబడ్డీ, ఖోఖో, బాస్కెట్ బాల్, ఫుట్ బాల్ తదితర క్రీడల్లో క్రీడాకారులు ఎక్కువగా ఉన్నారని, క్రీడాకారులకు సైతం ఆదరణ ఎక్కువ అని తెలిపారు. జిల్లా స్థాయి కబడ్డీ పోటీలకు 32 బాలికలు, 32 బాలుర టీములు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ తాళ్ళపల్లి శ్రీనివాస్ గౌడ్, ఎస్‌సి కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, హాకీ క్లబ్ అధ్యక్షులు కొలిపాక శ్రీనివాస్, మండల విద్యాధికారి కొమ్మెర శ్రీనివాస్ రెడ్డి, ఎస్‌జిఎఫ్ కార్యదర్శి, ఫిజికల్ డైరెక్టర్ సొల్లు సారయ్య, ప్రధానోపాధ్యాయురాళ్ల శోభారాణి, తిరుమల, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, విడపు శ్రీనివాస్, పిడిలు వేణు, నర్సయ్య, ఏ. శ్రీనివాస్, చిరుత శ్రీనివాస్, కాల్వ రేణుక, డి. సత్యానందం, అనిల్ కుమార్, పలువురు ఉపాధ్యాయులు, క్రీడాభిమానులు పాల్గొన్నారు.

# ఘనంగా రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి జన్మదిన వేడుకలు

గోదావరిఖని, ప్రభాతవార్త.



రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ జన్మదిన వేడుకలు సోమవారం గోదావరిఖనిలో ఘనంగా జరిగాయి. 5వ ఇంక్లయిన్ బిఆర్ఎస్ పట్టణ కమిటీ అధ్యక్షుడు బొడ్డు రవీందర్ ఆధ్వర్యంలో అమ్మపరివార్‌లో అన్నదానం చేశారు. తిలక్ నగర్ బిఆర్ఎస్ పార్టీ పట్టణకమిటీ ఆధ్వర్యంలో న్యూఅశోక్ టాకీస్ వద్ద పేదలకు అన్నదానం చేశారు. గంగనగర్ పట్టణ కమిటీ అధ్యక్షుడు అచ్చ వేణు ఆధ్వర్యంలో స్థానిక పోచమ్మ దేవాలయం వద్ద అన్నదానం చేశారు. బిఆర్ఎస్ యువజన నాయకుడు సాయికృష్ణ పేద కుటుంబాలకు చెందిన వృద్ధ మహిళలకు జ్యోతి గాంధీ ఫౌండేషన్ నిర్వహణలో పాకెట్ మనీ అందించారు. 37వ డివిజన్‌లో అంగన్‌వాడీ సెంటర్‌కు నాయకులు చెలకపల్లి శ్రీనివాస్, తాటికొండ తిరుపతి, మహేందర్ రెడ్డిలు కూలర్‌ను అందించారు. బిఆర్ఎస్ మహిళా నాయకురాల్లు ముద్దసాని సంధ్యారెడ్డి ఆధ్వర్యంలో గోదావరిఖని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో గర్భిణీ స్త్రీలకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. అదేవిధంగా లక్ష్మీనగర్ పట్టణ అధ్యక్షుడు నూతి తిరుపతి ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాల్లో కార్పొరేటర్లు బొడ్డు రజిత, రాకం లత దామోదర్, పాముకుంట్ల భాస్కర్, నాయకులు జెవి రాజు, నారాయణదాసు మారుతి, బొబ్బిలి సతీష్, మాదాసు రామ్మూర్తి, పర్లపల్లి రవి, అడప శ్రీనివాస్, చల్లా రవీందర్ రెడ్డి, కొటం బాబు, నీరటి శ్రీనివాస్, తోకల రమేష్, సట్టు శ్రీనివాస్, యాసర్ల తిమోతి, పోలాడి శ్రీనివాస్ రావు, బోయిని రాజశేఖర్ తదితరులున్నారు.

# పలు గ్రామాల్లో వరి పంటలను పరిశీలించిన ఏఈవో కిరణ్మయి

జూలపల్లి, ప్రభాతవార్త :



జూలపల్లి మండలం తేలుకుంట వ్యవసాయ విస్తరణ అధికారి జి. కిరణ్మయి చీమలపేట, నాగులపల్లి గ్రామంలో సోమవారం రోజున వరి పంటలను పరిశీలించడం జరిగింది. ప్రస్తుత పరిస్థితులలో పంటల సంరక్షణకు చేపట్టవలసిన యాజమాన్య పద్ధతుల గురించి వివరించడం జరిగింది. ప్రస్తుతం వరి పంటలో బ్యాక్టీరియా ఆకు ఎండు తెగులు ఎక్కువగా ఆశిస్తుంది. కావున రైతు సోదరులు ప్లాంటమైసిన్ 0.2 గ్రాములు ఒక లీటరు నీటికి కలిపి వారం వ్యవధిలో రెండు సార్లు పిచికారి చేసుకోవాలి. అలాగే కాండం కుళ్ళు నివారణకు 2.5 గ్రాముల కార్బండిజం ప్లాస్ మాంకోజెబ్ లీటరు నీటికి కలిపి పిచికారి చేసుకోవాలి అగ్గి తెగులు నివారణకు 0.6 గ్రాముల ట్రైసైక్లోజెల్ ఒక లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలని సూచించారు. బ్యాక్టీరియా ఎండాకు తెగులు ఉన్నట్లయితే నత్రజని మోతాదుకు మించి ఉపయోగించకూడదని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తొంటి సంపత్, తొంటి హరీష్, ఏముండ్ల గట్టయ్య, చిమ్ముల వెంకయ్య, చిమ్ముల రాజయ్య, ఎముండ్ల మారుతి, ఎముండ్ల హరీష్, కందుకూరి వెంకన్న, రాగల్ల రవి, అమిరిశెట్టి నారాయణ పాల్గొన్నారు.

# ఎస్ఆర్ఎస్‌పి భూములను కాపాడండి

పెద్దపల్లి, ప్రభాతవార్త.

ఎస్ఆర్ఎస్‌పి పరిధి డి 83 ప్రధాన కాలువ భూములను పరిరక్షించాలని పెద్దపల్లి మండలం అప్పన్నపేటకు చెందిన అడప గణేష్ సోమవారం ప్రజావాణిలో ఫిర్యాదు చేశాడు. పెద్దపల్లి మండలం అప్పన్నపేట ప్రాంతంలో ఎస్ఆర్ఎస్‌పి కాలువ భూములను కొందరు అక్రమంగా కబ్జా చేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఉన్నతాధికారులు సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరారు.

# డిహెచ్‌పిఎస్ జిల్లా కో కన్వీనర్‌గా బండారి సదానందం

పెద్దపల్లి, ప్రభాతవార్త.

దళిత హక్కుల పోరాట సమితి జిల్లా కో కన్వీనర్‌గా పెద్దపల్లి జిల్లా కేంద్రానికి చెందిన బండారి సదానందం నియమితులయ్యారు. ఇటీవల జరిగిన జిల్లా సమితిసమావేశానికి సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుపాక అనిల్ కుమార్ హాజరై మాట్లాడారు. అనంతరం గోదావరిఖనికి చెందిన మద్దెల దినేష్‌ను జిల్లా కన్వీనర్‌గా నియమించగా, కో కన్వీనర్‌గా బండారి సదానందంను, కన్వీనింగ్ కమిటీ సభ్యులుగా కందుకూరి రాజారత్నం, ఎర్రల రాజయ్య, ముద్దుల రమేష్, ఆరపల్లి మానస్ కుమార్, చంద్రగిరి ఉదయ్, రమేష్‌తోపాటు తదితరులను ఎన్నుకున్నారు. ప్రైవేట్ రంగాల్లో దళితులకు రిజర్వేషన్ కల్పించేలా, పెండింగ్‌లో ఉన్న ఎస్సీ కార్పొరేషన్ రుణాలు మంజూరు చేసేలా, అంబేద్కర్ అభయ హస్తం ప్రారంభించేందుకు దళిత హక్కుల పోరాట సమితికృషి చేస్తుందని ఈ సందర్భంగా వారు అన్నారు.



# పురపాలక సంఘం అధ్వర్యంలో స్వచ్ఛత హి సేవ

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



సిరిసిల్ల మున్సిపల్ అధ్వర్యంలో మున్సిపాల్ కమిషనర్ మీర్జా ఫసహత్ అలీబేగ్ స్వచ్ఛత హి సేవ కార్యక్రమం సోమవారం ఉదయం మానేరు బ్రిడ్జి వద్ద నిర్వహించారు. ఈసందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా నిర్వహిస్తున్న సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2వరకు స్వచ్ఛహిత సేవ కార్యక్రమాన్ని సిరిసిల్ల పురపాలక సంఘం ద్వారా వీటిలో పొందుపరిచిన అన్ని రకాల కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని అని అన్నారు. నిమర్జనం పూర్తి అయిన ప్రాంతంలో పూర్తి స్థాయిలో క్లీనింగ్ చేయడం జరిగిందని తెలిపారు. శ్రమదానంతో చేపట్టడంతో మున్సిపల్ సిబ్బంది, ప్రజలందరు స్వచ్ఛత ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో శానిటరి ఇన్స్పెక్టర్ సత్యనారయణ, అంజగౌడ్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.




## ఎమ్మెల్యే ఆచూకికై పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు

గంభీరావుపేట, ప్రభాతవార్త: ప్రజా సమస్యల పట్ల ప్రజలకు అందుబాటులో లేని మాజీ మంత్రి సిరిసిల్ల ఎమ్మెల్యే కెటిఆర్ ఆచూకికై గంభీరావుపేట మండల బీజేపీ కిసాన్ మోర్చా అధ్యక్షులు కోడె రమేష్ సోమవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. తెలంగాణ ఉద్యమ నేపథ్యం లేకుండి, ఏలాంటి రాజకీయ అనుభవం లేకుండా తండ్రి పేరు చెప్పుకుని సిరిసిల్ల నియోజకవర్గంలో పోటిచేసి రాజకీయంగా జన్మనిచ్చిన సిరిసిల్ల గడ్డను గాలికి వదిలేశారని ఫిర్యాదులో ఆరోపించారు. గత కొన్ని నెలలుగా నియోజకవర్గ ప్రజలు అనేక సమస్యలతో సతమవుతున్నారని ఫిర్యాదులో వివరించారు. మూడు మండలాలకు ప్రధాన రహదారియిన గంభీరావుపేట మండల పరిధిలోని లింగన్నపేట వాగుపై హైలెవల్ బ్రిడ్జిని బీఆర్ఎస్ ప్రభుత్వంలో మంజూరు చేసి గొప్పలు చెప్పుకుని, హంగు ఆర్భాటాలతో పాలభిషేకాలు చేయించుకుని ఉన్న లోలెవల్ బ్రిడ్జిని కాంట్రాక్టర్‌తో కుమ్మకై కూల్చివేశారని విమర్శించారు. భారి వర్షాలకు వాగుపై నిర్మించిన బ్రిడ్జి పనులు పూర్తికాక రైతులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఇబ్బందులకు గురిచేసిన కాంట్రాక్టర్‌పై చట్టరీత్యా చర్యలు తీసుకొని, నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఫిర్యాదు విషయమై స్థానిక ఎస్సై జలగం శివకుమార్‌ను వివరణ కోరగా ఫిర్యాదు అందిన విషయం వాస్తవమేనని తెలిపారు.

## ప్రభుత్వ విప్ కలిసిన మార్కెట్ కమిటి పాలకవర్గం

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



సిరిసిల్ల మార్కెట్ కమిటి నూతన పాలక వర్గం సోమవారం ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మార్యదపూర్వకంగా కలిశారు. అనంతరం ప్రభుత్వ విప్ నూతన పాలక వర్గం చైర్‌పర్సన్ సభ్యులను శాలువతో సత్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన సేవలు అందించాలని అన్నారు. మార్కెట్ కమిటి చైర్‌పర్సన్ వెలుమల స్వరూప తిరుపతి రెడ్డి, వైస్ చైర్మన్ నేరళ్ల నర్సయ్య, నక్క నర్సయ్య, పర్శురాం, శ్రీనివాస్ రెడ్డి, శైలజ, కల్లెపల్లి తిరుపతి రెడ్డి, రాములు, వెంకటేశం, కొండయ్య, మోహినుద్దిన్, చేపూరి శ్రీనివాస్, జగనాథ్యం, తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శుల అధ్యక్షుడిగా అనిల్

కోనరావుపేట, ప్రభాతవార్త:



కోనరావుపేట మండల గ్రామ పంచాయతీ కార్యదర్శుల నూతన అధ్యక్షుడిగా నిమ్మపల్లి పంచాయతీ కార్యదర్శి అనిల్‌కుమార్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో నూతన కార్యవర్గాన్ని కార్యదర్శులు ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షురాలుగా కవిత, ప్రధాన కార్యదర్శిగా గంగాధర్, కోశాధికారిగా వేణులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు అనిల్ కుమార్ మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉంటూ, మెరుగైనా సేవలందించడంతో పాటు కార్యదర్శుల సంక్షేమం కోసం నిరంతరం పాటుపడుతానని అన్నారు. తమ ఎన్నికకు సహరించిన వారందరికి కృతజ్ఞతలు తెలిపారు.

## వ్యవసాయ అతిథి మహిళా అధ్యాపకుల కోసం ధరఖాస్తుల ఆహ్వానం

జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త : తెలంగాణ సాంఘీక సంక్షేమ మహిళా గురుకుల అగ్రికల్చర్ కళాశాల జగిత్యాల కోరుట్ల అల్లమయ్యగుట్టలో మహిళా అతిథి అధ్యాపకుల నుండి ఈ క్రింది సబ్జెక్టులలో ధరఖాస్తులు కోరబడుచున్నవని ఇంచార్జ్ ప్రిన్సిపల్ జి.శ్రీలత సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎంటోమాలజీ జనటిక్స్ అండ్ ప్లాంట్ బ్రిడింగ్ హార్టికల్చర్ ఆగ్రోనమీ అగ్రికల్చర్ ఎకనామిక్స్ అగ్రికల్చర్ ఇంజనీరింగ్ బోధించుటకు అసోసియేట్ డీన్‌గా పనిచేయుటకు ప్రొ.జయశంకర్ విశ్వవిద్యాలయం నిబంధనల ప్రకారం అర్హత అనుభవం కలిగిన అభ్యర్థులను ధరఖాస్తు చేసుకోగలరని, అభ్యర్థులను డెమో కొరకు తేది 27.09.2024 ఉదయం 10 గంటలకు కోరుట్లలోని అల్లమయ్యగుట్టలో గల కళాశాలలో రిపోర్టు చేయాలని వివరాలకు సెల్ 8374000563, 8639365500 కు సంప్రదించాలని పేర్కొన్నారు.

## విద్యార్థికి చికిత్సకు 50వేల ఆర్థిక సహాయం

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



పాముకాటుతో హాస్పిటల్ చికిత్స పొందుతున్న బీసీ హాస్టల్ గిరిజన విద్యార్థి రమావత్ రోహిత్ దాతలు, సామాజిక మాధ్యమాల స్పందించి 50వేల రుపాలయలను ఇల్లంతకుంట ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు అనిల్ అధ్వర్యంలో సోమవారం అందజేశారు. ఎల్లారెడ్డి పేటకు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థి తల్లిదండ్రులకు గాలిపెల్లి ప్రభుత్వ పాఠశాల హెచ్ఎం పావని, ఉపాధ్యాయిలు అయ్యన్న, హరికృష్ణ, తుంకుంట నరేందర్ రెడ్డి, గంగయ్య, సహాయం అందజేశారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్ అందజేసిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :




జగిత్యాల పట్టణ 26వ వార్డుకు చెందిన ఎండి మక్బూద్ అలీకి సిఎం సహాయనిధి ద్వారా మంజూరైన 60 వేల రూపాయల విలువగల చెక్కును జగిత్యాల ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో అందజేసిన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్. వెంట నాయకులు షకీల్, సుధాకర్, క్రతోజ్‌గిరి, సుమన్‌రావు, మురళి, ఎనుగుల రాజు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## పోషకాహారంమే బాలింతలు, పిల్లలకు అమృతం

### మల్యాల సిడిపివో వీరలక్ష్మి

గొల్లపల్లి, ప్రభాతవార్త : పోషకాహారంలో ఆకుకూరలు, చిరుధాన్యాలు, తీసుకోవాలని విటమిన్స్, మినరల్స్ ఎక్కువగా లభించే ఆహార పదార్థాలను సమపాళ్లలో తీసుకోవడం వల్లే గర్భిణీ స్త్రీలు, బాలింతలు, పిల్లలు ఆరోగ్యవంతులుగా ఉంటారని సిడిపివో వీరలక్ష్మి అన్నారు. జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంలోని వైశ్య భవన్‌లో పోషణమాసం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తహశీల్దార్ జమీర్, ఎంపిడివో రామిరెడ్డి, మండల వైద్యాధికారి నరేష్, ఐకెపి ఎపిఎం త్రివేణి, హెల్త్ సూపర్వైజర్ శారదలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు బాలింతలు తీసుకోవాల్సిన ఆహార నియమాల గురించి వారికి వివరించారు. అలాగే పిల్లలను అంగన్వాడీ కేంద్రాల్లో ప్రతినెల బరువు ఎత్తులు తూకం వేయించాలని సూచించారు. సీజన్లో లభించే ఫ్రూట్స్ మొలకెత్తిన గింజలు, మిల్లెట్స్ ప్రతిరోజు ఆహారంతోపాటు తీసుకోవాలని అన్నారు. వెయ్యి రోజుల ప్రాధాన్యత గురించి సిడిపివో వివరించారు. అనంతరం సామూహిక శ్రీమంతాలు, అన్న ప్రాసన, అక్షరాభ్యాసం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్స్ జానకి, జ్యోతి, సుధారాణి, శారద, ఉమా, అంగన్వాడీ టీచర్లు ఆయాలు, ఆశాలుసిఎలు తదితరులు పాల్గొన్నారు.



## మార్కెట్ కమిటి చైర్మన్‌కు ఘనంగా సన్మానం

గంభీరావుపేట, ప్రభాతవార్త: నూతనంగా నియమించబడిన గంభీరావుపేట వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ కొమిరిశెట్టి విజయ తిరుపతిని సోమవారం ఘనంగా సన్మానించారు. మండల కేంద్రంలోని సముద్రలింగాపురం గ్రామంలో సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. సన్మానం అనంతరం నాయకులతో కలిసి ర్యాలీగా తరలివెళ్లి హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహ్మద్ హమీద్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మాండ్లు, జిల్లా ప్రధాన కార్యదర్శి రాంచంద్రారెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు కురెల్లి రాంచంద్రారెడ్డి, మాజీ ఎంపీటీసీ పర్శరాములు, మాజీ సర్పంచ్ పూజం భూమరాజం, నాయకులు ఎర్ర వేణుగోపాల్, బొల్లి మల్లేశం, సంతోష్, నాంపల్లి, విజయ్, హిమామ్, మారుతి, సంపత్, సాయగౌడ్, షానూర్, రజిత, తిరుపతిలతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.



## ఆదర్శ పాఠశాలలో తాత్కాలిక ఉపాధ్యాయుల నియామకానికి ధరఖాస్తుల ఆహ్వానం

గొల్లపల్లి, ప్రభాతవార్త : జగిత్యాల జిల్లా గొల్లపల్లి ఆదర్శ పాఠశాలలో ఖాళీగా ఉన్న పోస్టులకు గంటల పద్దతిన బోధించే ఉపాధ్యాయుల నియామకానికి ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఆదర్శ పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుంకరి రవి తెలిపారు. పిజిటి ఫిజిక్స్ 1, పిటిజి తెలుగు 1, టిజిటి హింది 1, ఖాళీగా ఉన్నాయని అర్హులైన వారు ధరఖాస్తు చేసుకోవాలని పిజిటి అభ్యర్థులు సంబంధిత సబ్జెక్టులో పిజితో పాటు బిఎడ్ పాసై ఉండాలి. టిజిటి అభ్యర్థులు సంబంధిత సబ్జెక్టులో బిఎడ్‌తో పాటు టెట్ పాసై ఉండాలన్నారు. ధరఖాస్తులు ఈనెల 25లోగా సమర్పించాలని 26న ఇంటర్వ్యూ డెమో క్లాసుల నిర్వహణ ఉంటుందని అన్నారు.

# సమ్మిరెడ్డి మృతి.. కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు





## రాష్ట్ర ఐటి శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు

**జమ్మికుంట (హుజూరాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** రాజకీయాలలో వస్తుంటారు.. పోతుంటారు.. గత 35 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో కింది స్థాయి కార్యకర్త నుండి రాష్ట్ర గాంధీభవన్ మీడియా ఇంచార్జి వరకు అంచలంచెలుగా ఎదిగి, జమ్మికుంట వ్యవసాయ మార్కెట్‌ను ఆదర్శ వ్యవసాయ మార్కెట్‌గా తీర్చిదిద్దిన ఘనత దివంగత నేత తుమ్మేటి సమ్మిరెడ్డికే దక్కుతుందని, ఆయన ఆకాల మృతి.. కాంగ్రెస్ పార్టీకి తీరనిలోటని రాష్ట్ర ఐటి శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు విచారం వ్యక్తం చేసారు. సోమవారం కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలో జరిగిన తుమ్మేటి సమ్మిరెడ్డి దశదిన కర్మకు మంత్రి శ్రీధర్‌బాబుతో పాటు ఎమ్మెల్సీ టి జీవన్‌రెడ్డి, ఎమ్మెల్యే వడ్లూరి లక్ష్మణ్, హుజురాబాద్ నియోజకవర్గ కాం గ్రెస్ పార్టీ ఇంచార్జి ఒడితల ప్రణవ్ హజరై, ఆయన చిత్రపటానికి నివాళులు అర్పించి, సమ్మిరెడ్డి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా సమ్మిరెడ్డి మంత్రి శ్రీధర్‌బాబుకు, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డికి, ఎమ్మెల్యే లక్ష్మణ్‌కు వారికి ఉన్న సంబందాలు, జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ తరుణంలో సమ్మిరెడ్డికి ఎంతో రాజకీయ భవిష్యత్తు ఆయనకు వచ్చి ఉండేది. హుజురాబాద్ ప్రాంత అభివృద్ధికి ఆయన తన వంతుగా కృషి చేయవల్సిన సమయంలో ఆకాల మృతి అందిరిని కలిచివేసిందని శ్రీధర్‌బాబు వ్యాఖ్యానించారు. ఆయన మృతి తీవ్ర దిగ్భాంతిని కలిగించిందని, కాంగ్రెస్ గాంధీభవన్‌లో సమ్మిరెడ్డికి చాలా మంది పిసిసి ప్రెసిడెంట్లతో నాటి ఉమ్మడి రాష్ట్రం నుండి నేటి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం వరకు తత్సాంబందాలు కలిగిన వ్యక్తి అని, దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డికి దివంగత మాజీ మంత్రి యం సత్యనారయణ రావుకు సమ్మిరెడ్డి అత్యంత నమ్మకమైన శిష్యుడని ఆయన గుర్తు చేసారు. సమ్మిరెడ్డి లేని లోటు ఈ ప్రాంతానికి స్పష్టంగా కనిపిస్తుందన్నారు. కాం గ్రెస్ ప్రభుత్వం రైతాంగానికి రుణమాఫీ విషయంలో దశల వారిగా చేస్తున్న తరుణంలో సమ్మిరెడ్డి తన వంతుగా గ్రామాల్లోకి వెల్లి రైతులకు భరోసా కల్పించారు.. రైతులు అధైర్యపడవద్దు.. అందరికి న్యాయం జరుగుతుందని రైతులకు అండగా నిలిచారన్నారు. అలాంటి వ్యక్తికి కాం గ్రెస్ ప్రభుత్వం మరింత బాధ్యతలు అప్పగించాలన్న సంకల్పంతో పార్టీ ఆలోచిస్తుండగానే ఆయన ఆకాల మరణం చెందడం అందరిని ఆవేదనకు గురి చేసిందని మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. ఆయన ఆత్మకు భగవంతుడు శాంతి చేకూర్చాలని శ్రీధర్‌బాబు అన్నారు. సమ్మిరెడ్డి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట సీనియర్ కాంగ్రెస్ నేతలు నరేందర్‌రెడ్డి, దొంత రమేష్, దేశిని కోటి, సుంకరి రమేష్, గూడెపు సారంగపాణి, మొలుగూరి సదయ్య, తౌటం రవీందర్, కర్ర భగవాన్‌రెడ్డి, కౌన్సిలర్ దిడ్డి రామ్మోహన్, బొంగోని వీరన్న, ఖాజీపేట శ్రీనివాస్, కసుబోజుల వెంకన్న, యండి సలీంలతో పాటు వందలాది మంది కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**సమ్మిరెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎంపి వినోద్, ఎమ్మెల్యే కౌశిక్:**

కాం గ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు తుమ్మేటి సమ్మిరెడ్డి ఆకాల మృతి చెందడంతో సోమవారం జమ్మికుంట పట్టణంలో ఆయన దశదిన కర్మకు మాజీ ఎంపి బోయినపల్లి వినోద్‌కుమార్, హుజురాబాద్ బిఆర్ఎస్ శాసనసభ్యులు పాడి కౌశిక్‌రెడ్డి, ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్‌రావులు హజరై, ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం సమ్మిరెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర ్భంగా వినోద్‌కుమార్, కౌశిక్‌రెడ్డిలు మాట్లాడుతూ రాజకీయాలు, రాజకీయ పార్టీలు వేరైన మానవ సంబందాలలో సమ్మిరెడ్డి గొప్ప వ్యక్తి అని, అందరితో కలిమిడిగా మెదిలేవాడని, ఆయనతో ఉన్న సంబంధాలను వారు గుర్తు చేసుకున్నారు. సమ్మిరెడ్డి ఆకాల మరణం ఈ ప్రాంతానికి తీరని లోటు అన్నారు. సమ్మిరెడ్డి ఆత్మకు భగవంతుడు శాంతి చేకూర్చాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో వారి వెంట జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కల్లపల్లి రాజేశ్వర్‌రావు, హుజురాబాద్ చైర్మన్ గందె రాధిక శ్రీనివాస్, మాజీ టూరిజం చైర్మన్ గెల్లు శ్రీనివాస్‌యాదవ్, మాజీ ఎస్సి కార్పోరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్, సింగిల్‌విండో చైర్మన్ పొనగంటి సంపత్, పోడేటి రామస్వామి, పోల్సాని సత్యనారయణరావు, మాజీ జెడ్పిటిసి శ్రీదేవిలతో పాటు పలువురు పాల్గొన్నారు.



## ఎస్‌జిఎఫ్ మండల స్థాయి క్రీడా పోటీల్లో ప్రతిభ కనబరిచిన జ్ఞానదీప్ విద్యార్థులు



**ఎల్లారెడ్డిపేట, ప్రభాతవార్త:** ఎస్‌జిఎఫ్ ఎల్లారెడ్డిపేట మండల స్థాయి క్రీడా పోటీల్లో రాచర్ల బొప్పాపూర్ గ్రామంలోని జ్ఞానదీప్ విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబరిచారు. అండర్ 17 బాయ్స్ విభాగంలో ఖోఖోలో ప్రథమ బహుమతి, అండర్ 17 బాయ్స్ కబడ్డీలో ద్వితీయ బహుమతి, అండర్ 14 బాయ్స్ వాలీబాల్ పోటీల్లో ద్వితీయ బహుమతి సాధించారు. 100 మీటర్ల రన్నింగ్‌లో చల్ల భాను ప్రకాష్ రెడ్డి ప్రథమ బహుమతి, షాట్ పుట్‌లో ప్రథమ బహుమతి, లాంగ్ జంప్‌లో ప్రథమ బహుమతి సాధించారు. ఒకే విద్యార్థి మూడింటిలో మొదటి స్థానం రావడం విశేషం. కాగా అత్యంత ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఎస్ఐ రమాకాంత్ చేతుల మీదుగా మెమోంటో, మెడల్స్ అందజేసి అభినందించారు. విద్యార్థులు చదువులతోపాటు క్రీడల్లోనూ రాణించాలని, క్రీడా రంగంలో మంచి భవిష్యత్ ఉంటుందని సూచించారు. అదేవిధంగా విద్యార్థుల క్రీడల్లో శిక్షణ ఇస్తున్న వ్యాయామ ఉపాధ్యక్షుడు మధు, అరుణ్‌లను కూడా ఎస్ఐ రమాకాంత్ అభినందించారు.

## సంస్కరణల పేర కార్మికులను ముంచిన కాంగ్రెస్

### - టిబిజికెఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రామ్మూర్తి


**గోదావరిఖని, ప్రభాతవార్త:** సంస్కరణ పేర సింగరేణి కార్మికులను కాంగ్రెస్ ముంచిందని టిబిజికెఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రామ్మూర్తి అలన్నారు. గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈసారి బొగ్గు ఉత్పత్తిలోసింగరేణి కార్మికులు కొత్త రికార్డును నెలకొల్పగా, రాష్ట్ర ప్రభుత్వం మాత్రం వారిని మోసం చేసిందని అన్నారు. 70.2 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధనకు కృషి చేసిన కార్మికులు, అధికారులకు 33శాతం లాభాల వాటాగా 796 కోట్ల రూపాయలు చెల్లించబోతున్నట్లు స్వయంగా తెలంగాణ ముఖ్యమంత్రి చేసిన ప్రకటన మోసపూరితమైందని అన్నారు. లాభాల ప్రకారం కార్మికులకు చెల్లిస్తుంది కేవలం 16.9శాతం మాత్రమేనని ఆయన స్పష్టం చేశారు. సింగరేణికి 2023-24లో 4701 కోట్ల రూపాయల నికర లాభం వస్తే 1550 కోట్ల రూపాయలు పంపిణీ చేయాలని, అప్పుడే 33శాతం వాటా చెల్లించినట్లు అవుతుందని అన్నారు. ఈ సమావేశంలో నాయకులు నూనె కొమురయ్య, పర్లపల్లి రవి, చల్ల రవీందర్ రెడ్డి, పోలాడి శ్రీనివాస రావు, దూట శేష గిరి, మహిపతి రావు, నూతి రాజ్‌కుమార్ తదితరులున్నారు.



### 'వార్త'కు స్పందన

## పంచాయతీకి చేరిన సర్పంచ్ కుర్చీ


- మూడు నెలలకు దొరికిన కుర్చీ - దుకాణదారుని నుంచి స్వాధీనం చేసుకున్న కార్యదర్శి
- ఎత్తుకెళ్లిన వ్యక్తి పై చర్యలు మాత్రం శూన్యం



**కోనరావుపేట,ప్రభాతవార్త:** మూడు నెలల క్రితం మాయమైనా సర్పంచ్ కుర్చీ,ఎట్టకేలకు పంచాయతీ కార్యాలయానికి చేరింది.సోమవారం 'వార్త' దినపత్రికలో వచ్చిన 'సర్పంచ్ కుర్చీ మాయం' శీర్షిక ప్రచురితం కావడంతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు స్పందించిన పంచాయతీ కార్యదర్శి విజయ్ చర్యలకు పూనుకున్నారు. గ్రామానికి చెందిన ఓ దుకాణంలో ఉన్న కుర్చీని, ఉదయాన్నే గ్రామ పంచాయతీ కార్యాలయానికి తరలించారు. అయితే సర్పంచ్ కుర్చీ మాయమైందనీ పత్రికలో రావడంతో మండలంలో చర్చనీయాంశంగా మారింది. సర్పంచ్ కుర్చీ లేకుండా పోవడం ఏమిటనీ అశ్చర్యానికి లోనైయ్యారు. ఏది ఏమైనా సర్పంచ్ కుర్చీ పంచాయతీకి రావడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కాగా నిబంధనలకు విరుద్దంగా మూడు నెలలుగా వాడుకున్న వ్యక్తి పై అధికారులు చర్యలు తీసుకోకపోవడం విశేషం.

## తాగునీటికై బీసీ కాలనీవాసుల ఆందోళన

- మండల పరిషత్ ఎదుట ధర్నా-బైఠాయింపు - నాయకుల హామితో విరమణ



**గంభీరావుపేట, ప్రభాతవార్త:** తాగు నీటి సౌకర్యం కల్పించాలని కోరుతూ గంభీరావుపేట మండల కేంద్రంలోని డబుల్ బెడ్‌రూం బీసీ కాలనీవాసులు సోమవారం మండల పరిషత్ కార్యాలయం ఎదుట ఆందోళన నిర్వహించారు. కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి బైఠాయించారు. గత పదిహేను రోజులుగా కాలనీలో మంచి నీరు రాక తీవ్ర అవస్థలు పడుతున్న పట్టించుకున్న నాధుడు లేరని అధికారుల తీరుపై మండిపడ్డారు. నీళ్లు రావడంలేదని పలుమార్లు అధికారులకు విన్నవించిన ఫలితం లేదని పలువురు కాలనీవాసులు ఆవేదన వ్యక్తంచేశారు. అధికారుల నిర్లక్ష్య వైఖరికి వ్యతీరేకంగా నినాదాలు చేశారు. తక్షణం మంచినీటి సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఇంత జరుగుతున్న పంచాయతీ కార్యదర్శి నోరు మెదపకపోవడంపై కాలనీవాసులు ఆగ్రహం వ్యక్తచేశారు. తక్షణం నీటి సమస్యకు అధికారులు శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు. విషయం తెలుసుకున్న మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహ్మద్ హమీద్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మాండ్లు సంఘటన స్థలానికి చేరుకొని కాలనీలోని నీటి కోరతపై మిషన్ భగిరధ అధికారులతో మాట్లాడారు. వారం రోజులుగా కాలనీలో నీరు రావడంలేదని తక్షణం నివారణ చర్యలు చేపట్టాలని కోరారు. నీరు వచ్చే విధంగా అధికారులు చర్యలు తీసుకుంటారని ఆందోళన విరమింప చేయాలని హామి ఇవ్వడంతో కాలనీవాసులు శాంతించి ఆందోళనను విరమించారు. కార్యక్రమంలో డబుల్ బెడ్‌రూం కాలనీ మహిళలు పలువురు పాల్గొన్నారు.

## జిపిఎఫ్ ఖాతా కేటాయించాలని జెడ్పి సీఈవో వినతి

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** డిఎస్సీ 2002 రాసి 2008,2009లో విధుల్లో చేరిన హిందీ పండిట్లకు జిపిఎఫ్ ఖాతా నెంబర్ కేటాయించాలని జిల్లా పరిషత్ సీఈవో గౌతంరెడ్డికి పిఆర్టీయు టిఎస్ జిల్లా అధ్యక్షులు బోయినపల్లి ఆనంద్‌రావు,ప్రధాన కార్యదర్శి యాళ్ల అమర్నాథ్‌రెడ్డి సోమవారం వినతిపత్రం సమర్పించారు.హిందీ పండిట్లుకు 2002 నుంచి సర్వీస్ వర్తింపజేస్తూ హైకోర్టు ఉత్తర్వులు ఇచ్చిందని వీరంతా పాత పెన్షన్ పరిధిలోకి వస్తారని వివరించారు.కావున హిందీ పండిట్లకు జిపిఎఫ్ ఖాతా నెంబర్ మంజూరు చేయాలని జెడ్పి సిఈవోను కోరారు.ఉత్తర్వులు పరిశీలించి,జిపిఎఫ్ ఖాతా నెంబర్ కేటాయిస్తానని సీఈవో హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా పిఆర్టీయు నూతన కార్యవర్గాన్ని అభినందించారు. మేడిపల్లి అధ్యక్షులు బొంగోని మల్లేష్‌గౌడ్,రాయికల్ ప్రధాన కార్యదర్శి రాపర్తి నర్సయ్య పాల్గొన్నారు.



# టీటీడీ లడ్డు కల్తీ దురదృష్టకరం

### ఈ ఘటనపై విచారణ జరిపించాలి

### బాధ్యులను కఠినంగా శిక్షించాలి

### కాంగ్రెస్ నాయకుడు వెలిచాల రాజేందర్ రావు

**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త :** తిరుమల తిరుపతిలో లడ్డు కల్తీ జరగడం అత్యంత దురదృష్టకరమని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు. భక్తుల మనోభావాలు దెబ్బతినేలా తిరుమలలో లడ్డు కల్తీకావడం దీనికి సంబంధించిన అవచారంలో బిజెపికి భాగస్వామ్యం ఉన్నట్టేనా అన్న అనుమానాలు ప్రజల్లో తలెత్తుతున్నాయని ఆరోపించారు. సోమవారం వెలిచాల రాజేందర్ రావు మీడియాతో మాట్లాడుతూ ఈ ఘటనకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం ప్రజలకు స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. అత్యంత పవిత్రమైన తిరుమల తిరుపతి దేవస్థానంలో లడ్డు కల్తీ వ్యవహారం జరగడం దుర్మార్గమైన చర్యగా దుయ్యబట్టారు. గతంలో టిటిడి పాలకమండలి సభ్యులుగా 24 మందిని, ప్రత్యేక ఆహ్వానితులుగా 52 మందిని నలుగురిని ఎక్స్ ఆఫిసియో మెంబర్లుగా నియమించారని చెప్పారు. ఇందులో ఎక్కువ శాతం కేంద్ర మంత్రులు, బిజెపి ముఖ్య మంత్రులు, బిజెపి నేతలు సిఫార్సు చేసిన వారిని నియమించారని ఆరోపించారు. లడ్డు తయారీకి ఉపయోగించే నెయ్యి ఇతర సరుకుల కొనుగోలు ప్రక్రియ బోర్డు సభ్యులు పర్యవేక్షిస్తుంటారని వారికి దానిపై పూర్తి అవగాహన ఉంటుందని తెలిపారు. పర్యవేక్షణ లేకుండా కల్తీ వస్తువులతో లడ్డులు తయారు చేయడం దారుణమని పేర్కొన్నారు. టిటిడి బోర్డు మెంబర్లకు తెలియకుండా లడ్డు కల్తీ ఎలా జరిగిందో దీనికి కేంద్రప్రభుత్వం సమాధానం ఇవ్వాలని డిమాండ్ చేశారు. గత వైఎస్ఆర్సిపి ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంతో అంటగాగిన విషయం ప్రజలందరికి తెలుసు అని పేర్కొన్నారు. ఈ వ్యవహారంలో గత వైఎస్ఆర్సిపి ప్రభుత్వంతో పాటు కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యం ఉందని ప్రజలు భావిస్తున్నారని పేర్కొన్నారు. టీటీడీ పాలక మండలిలో బిజెపి వాళ్లే ఎక్కువ శాతం ఉన్నారని, నెయ్యి, ఇతర సరుకుల కొనుగోళ్లకు సంబంధించిన నిర్ణయాల్లో వీరిదే కీలక పాత్ర ఉంటుందని ఆరోపించారు. లడ్డు తయారీలో ఏమేం వాడుతున్నారో నాణ్యతగా తయారు చేస్తున్నారా. లేదా పర్యవేక్షించాల్సిన బాధ్యత టిటిడి బోర్డు మెంబర్లకు ప్రధానం ఉంటుందని పేర్కొన్నారు. కనీసం దానిపై దృష్టి పెట్టకపోవడం అత్యంత దురదృష్టకరమని చెప్పారు. లడ్డు కల్తీ సంబంధించిన అవచారానికి బిజెపి పెద్దలు, కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహిస్తుందా అని ప్రశ్నించారు. లడ్డూల తయారీలో నాణ్యత ప్రమాణంలో పాటు చాలా జాగ్రత్తగా వ్యవహరించాల్సిం ది ఉంటుందని పేర్కొన్నారు.



ఆ సోయి అప్పటి అప్పటి వైఎస్ఆర్సిపి ప్రభుత్వం, బిజెపి పెద్దలకు లేకపోవడం వల్లేఇలాంటి వ్యవహారం బయటకు వచ్చిందని తెలిపారు. భక్తుల ప్రజల మనోభావాలతో బిజెపి వాళ్లు ఆటలాడుకోవడం ఇకనైనా మానుకోవాలని పేర్కొన్నారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ లడ్డు కల్తీపై స్టేట్మెంట్లు ఇవ్వడం కాకుండా ఈ వ్యవహారంపై విచారణ త్వరగా జరిపించేందుకు కేంద్ర మంత్రి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని సూచించారు. ఆ సమయంలో బిజెపి తరుపున టీటీడీ పాలకవర్గ సభ్యులుగా వ్యవహరించిన వారిని పార్టీ నుంచి బహిష్కరించే బాధ్యత బండి సంజయ్ తీసుకోవాలని డిమాండ్ చేశారు. లడ్డు కల్తీ వ్యవహారంలో వారి నిర్లక్ష్యం ప్రస్ఫుటంగా కనిపిస్తుందని ఆరోపించారు. బండి సంజయ్ బిజెపి అధిష్టానంతో ఇలా చేయించే దమ్ము ఉందా అని ప్రశ్నించారు. దోషులను కఠినంగా శిక్షించేలా చూడాలని సూచించారు. లడ్డు కల్తీ వ్యవహారంపై కేంద్ర ప్రభుత్వం వెంటనే నిజా నిజాలు నిగ్గు తేల్చేందుకు కేంద్ర స్థాయిలో విచారణ జరిపేందుకు ఒక ప్రత్యేక బృందాన్ని నియమించాలని డిమాండ్ చేశారు. ఇందుకు సంబంధించి దోషులను కఠినంగా శిక్షించాలని పేర్కొన్నారు.

# కరీంనగర్ వార్త



## చిన్నజీయర్ స్వామి చేతుల మీదుగా అవార్డు అందుకున్న పారమిత విద్యార్థిని



**కరీంనగర్ టౌన్, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త :** కరీంనగర్ పద్మ నగర్‌లోని పారమిత హెరిటేజ్ పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థి కె.శ్రేష్ఠ ఇటీవల ప్రజ్ఞ వికాస్ తరంగిణి వారి ఆధ్వర్యంలో నిర్వహించిన వ్యాసరచన పోటీలలో "మాతృభూమికి కృతజ్ఞత" అనే అంశంపై పాల్గొని జిల్లా స్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రోగ్రాం హెడ్ గోపీకృష్ణ ఒక ప్రకటనలో సోమవారం తెలియజేశారు. సెప్టెంబర్ 21వ తేదీన హైదరాబాద్‌లో ప్రజ్ఞ వికాస్ తరంగిణి వారి ఆధ్వర్యంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో శ్రీ శ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామి చేతుల మీదుగా శ్రేష్ఠ మూడు వేల రూపాయల నగదు బహుమతిని, ప్రశంసా పత్రాన్ని అందుకుందన్నారు. ఈ సందర్భంగా పారమిత విద్యాసంస్థల ఛైర్మన్ డా॥ ఇ. ప్రసాదరావు, డైరెక్టర్లు, ప్రసూన, రష్మిత, అనుకర్‌రావు, రాకేష్, వి.యు.యం. ప్రసాద్, రమణ, వినోద్‌రావు హన్మంతరావు, ప్రోగ్రాం హెడ్ గోపీకృష్ణ, కోఆర్డినేటర్లు రాము, నాగరాజు ఉపాధ్యాయులు శ్రేష్ఠను ప్రత్యేకంగా అభినందించారు.

## వాగేశ్వరీలో ఎంటర్‌ప్రెన్యూర్ షిప్ పై అవగాహన

**తిమ్మాపూర్,ప్రభాత వార్త:** తిమ్మాపూర్ మండలంలోని రామకృష్ణ కాలనీలో గల వాగేశ్వరీ ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం స్వాలంబి భారత్ అభియాన్ సహకారంతో ఎంటర్ ప్రెన్యూర్ షిప్ పై ఇంజనీరింగ్,ఎంబిఏ,ఎంసీఏ చదువుతున్న విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా కళాశాల జనరల్ సెక్రటరీ డాక్టర్ గంగ్ర శ్రీనివాస్ రెడ్డి ఇంద్రసేనారెడ్డి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఇంద్రసేనారెడ్డి మాట్లాడుతూ భారత దేశం 2047 వరకు 30 ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థగా ఎదగాలంటే ఎంటర్‌ప్రెన్యూర్ షిప్ గణమైన పాత్ర పోషిస్తుందని,విద్యార్థులందరూ వికసిత్ భారత్‌ను చేరుకోవడంలోతమ వంతు కృషి చేయాలని,అందుకు ఉద్యోగాలను ఆశించకుండా ఉద్యోగాలను సృష్టించే విధంగా ఎదగాలని ఆకాంక్షించారు. అనంతరం గుండె సుధాకర్ విద్యార్థులను ఎంటర్ ప్రెన్యూర్‌గా ఎదగాలని విద్యార్థులను ప్రోత్సహించారు.ఈ కార్యక్రమంలో టీజిబి రిటైర్డు బ్యాంక్ మేనేజర్ ఎం.దామోదర్ రెడ్డి,జాయింట్ సెక్రటరీ డాక్టర్ సి.హెచ్.శ్రీనివాస్‌రెడ్డి. అధ్యాపకులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నూకపల్లి డబుల్ బెడ్‌రూం అభివృద్ధి పనులపై జిల్లా కలెక్టర్ సమీక్ష

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** జగిత్యాల జిల్లా నూకపల్లి డబుల్ బెడ్‌రూం 4520 ఇండ్లు నిర్మించిన గృహంలో 30 కోట్లతో నడుచుచున్న వివిధ అభివృద్ధి పనులను హౌసింగ్,పంచాయతీరాజ్,మిషన్ భగీరథ,విద్యుత్ శక్తి,మున్సిపల్,రెవెన్యూ అధికారులతో సోమవారం సమీక్ష సమావేశం జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ నిర్వహించారు.పంచాయతీరాజ్ డిపార్ట్మెంట్‌తో చేపట్టబడే మురికి కాలువల నిర్మాణం,సీవరేజ్ పైప్‌లైన్‌లు సెప్టిక్ ట్యాంక్ పనులు,ఫ్యానెల్ బోర్డు ఫిక్సింగ్ పనులు ప్రారంభించబడి 10 శాతం వరకు పనులు పూర్తయినవని పంచాయతీరాజ్ ఇఇ వివరించగా ఇట్టి పనులను వేగవంతం చేసి ప్రతిరోజు ప్రతి పని జరిగేటట్లు కాంట్రాక్టర్‌ను వేగవరచవలెనని ఆదేశించారు.విద్యుత్ శక్తిపనులు పోల్స్ 100 శాతం వేయడం జరిగింది.బ్యాలెన్స్ 2 ట్రాన్స్ఫార్మర్ బిగించినచో 100 శాతం పనులు పూర్తి చేయబడునని విద్యుత్ శక్తి డిఈ తెలిపారు.మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్ పైప్‌లైన్ల పనులు పూర్తి అయినవి చాంబర్స్ పని ప్రగతిలో కలవు.అక్టోబర్ 2 వారంలో ట్రయల్ రన్ చేసి ప్రతి ఇంటికి నీటి సరఫరా చేయబడునని సంబంధిత ఈఈ తెలిపారు.తదుపరి ఇందిరమ్మ కాలనీలో జంగిల్ క్లియరెన్స్ 7 రోజులలో చేయవలెనని మున్సిపల్ కమీషనర్‌ను ఆదేశించారు.తదుపరి మిగిలిన లబ్ధిదారుల ఎంపికకు మీసేవా ద్వారా



వచ్చిన అప్లికేషన్లు 915 వరకు వచ్చినవి తహశీల్దార్ అర్బన్ చెప్పగా వాటిని టిఎస్‌టిఎస్ ద్వారా పరిశీలన జిల్లా అధికారులచే అర్హత,అనర్హత అర్జీలను వెరిఫై చేయుటకు టీంలను ఏర్పాటు చేయవలెనని తహశీల్దార్‌ను ఆదేశించారు.ఈ సమీక్షా సమావేశంలో ఈఈలు రెహమాన్,శేఖర్‌రెడ్డి,డిఈలు రాజేశ్వర్,జలేంధర్,గంగారాం,కమీషనర్ సమ్మయ్య,తహశీల్దార్ రామ్మోహన్‌రావు,శ్రీనివాసులు పాల్గొన్నారు.

## పూర్తి స్థాయిలో లాభాల వాటాను ప్రకటించాలి

**గోదావరిఖని, ప్రభాతవార్త:** సింగరేణి కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం పూర్తి స్థాయిలో 33శాతం లాభాల వాటాను ప్రకటించాలని టిబిజికెఎస్ నాయకులు డిమాండ్ చేశారు. టిబిజికెఎస్ ఆధ్వర్యంలో సింగరేణి వ్యాప్తంగా అన్ని గనులు, డిపార్ట్‌మెంట్లలో నల్లబ్యాడ్జీలు ధరించి సోమవారం నిరసన తెలిపారు. ఆర్జీ 1 ఏరియాలోని జిడికె 2వ ఇంక్లయిన్ గనిలో ఉపాధ్యక్షులు వడ్డేపల్లి శంకర్ ఆధ్వర్యంలో కార్మికులతో నల్లబ్యాడ్జీలు ధరింపజేసి, నిరసన తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి కార్మికుల హక్కులను కాలరాస్తూ కేవలం 17శాతం మాత్రమే లాభాల వాటా చెల్లించిందని, 4701 కోట్లలో వచ్చిన లాభాల్లో 33శాతంను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిబిజికెఎస్ అధికార ప్రతినిధి పర్లపల్లి రవి, జాయింట్ సెక్రటరీ చెల్పూరి సతీష్, నాయకులు ఉప్పులేటి తిరుపతి, గడ్డి శ్రీనివాస్, మీస రాజు, ప్రసాద్, దేవేందర్, భాస్కర్, తోగరి మహేష్ తదితరులున్నారు. 11వ గనిలో జరిగిన నిరసనలో ఎం.రాజేశం, వాసర్ల జోసెఫ్, శ్రావణ్, సురేందర్, సాయి, 1వ ఇంక్లయిన్‌లో జరిగిన నిరసనలో సాయి, శ్రీశైలం, సుధాకర్, భాస్కర్, 2వ గనిలో జరిగిన కార్యక్రమంలో దిడ్డి లక్ష్మణ్, సివిల్ డిపార్ట్‌మెంట్‌లో



జరిగిన కార్యక్రమంలో పులిపాక శంకర్ తదితరులు, జీఎం ఆఫీసర్ క్లరికల్ స్టాఫ్ విభాగంలో జరిగిన కార్యక్రమంలో వడ్డేపల్లి శంకర్, సత్యనారాయణ, ప్రవీణ్, శేషు రాజ్‌కుమార్, సుమన్, రాజేందర్ తదితరులున్నారు. అదేవిధంగా రీజనల్ అనలైటికల్ ల్యాబ్, ఏరియా వర్క్‌షాప్, జిడికె ఓసిపి 5, జిడికె 1 సిఎస్‌పిల్లో నిరసనలు చేపట్టారు.

## దేవీ నవరాత్రులకు హాజరు కావాలని కేంద్ర మంత్రికి వినతి

**కోరుట్ల, ప్రభాతవార్త**

పట్టణంలోని కళాశాల మైదానం సమీపంలో గల శ్రీదుర్గా మాతాలయంలో ఘనంగా దేవీ శరన్నవరాత్రోత్సవా లు నిర్వహించబడుతాయి. ఈ నవరాత్రోత్సవాలకు కరీంనగర్ పార్లమెంట్ సభ్యుడు, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్‌ను హాజరుకావాలని కోరుతూ బీజేపీ కౌన్సిలర్ పెండెం గణేష్ ఆహ్వానించారు.



# బిజెపి సభ్యత్వ నమోదును వేగవంతం చేయాలి

## బిజెపి జమ్మికుంట పట్టణ అధ్యక్షుడు జీడి మల్లేష్

జమ్మికుంట, ప్రభాత వార్త:

బిజెపి సభ్యత్వ నమోదును వేగవంతం చేయాలని బిజెపి జమ్మికుంట పట్టణ అధ్యక్షుడు జీడి మల్లేష్ అన్నారు. సోమవారం 201, 202, 174 బూత్ లలో పర్యటించి బిజెపి సభ్యత్వ నమోదును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ప్రతి కార్యకర్త సభ్యత్వ నమోదులో పాల్గొని పెద్ద ఎత్తున యువకులను, మహిళలను పలువురు బిజెపిలో చేరే విధంగా ప్రయత్నించాలని సూచించారు. ప్రతి బూత్ లో 200 పైన సభ్యత్వాలు నమోదు అయ్యే విధంగా బూత్ స్థాయి నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పల్లపు రవి, మోతే స్వామి, మోడెం రాజు, రాచపల్లి ప్రశాంత్, శివర్తి ప్రవీణ్, ముద్రగడ



మహేందర్, మహమ్మద్ నబీ, వెల్ది ఉదయ్, మాసు విష్ణువర్ధన్ రావు, రాచపల్లి ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి క్రీడా పోటీలకు ఎంపికైన విద్యార్థి క్రీడాకారులు

కమలాపూర్, ప్రభాత వార్త:

కమలాపూర్ మండలంలోని వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు విశేష ప్రతిభను, అంకిభావాన్ని ప్రదర్శించి ఖోఖో, కబడ్డీ, వాలీబాల్ లో జిల్లా స్థాయి క్రీడా పోటీలకు అర్హత సాధించారు. ఖోఖో అండర్ 14 కేటగిరిలో ఎస్. ఈశ్వర్ చంద్ (6వ తరగతి) జిల్లా స్థాయి పోటీలకు అర్హత సాధించాడు. అండర్ 17 కేటగిరిలో కె. అఖిల్ (9వ తరగతి), జి. అరవింద్ (9వ తరగతి)ల నుండి జిల్లా స్థాయి పోటీలకు అర్హత సాధించారు. కబడ్డీలో అండర్ 17 కేటగిరిలో ఎస్. చరణ్ (10వ తరగతి), ఎం. రామ్ చరణ్ (10వ తరగతి), విద్యార్థులు జిల్లా స్థాయి పోటీలకు అర్హత సాధించారు. అదే విధంగా వాలీబాల్ లో అండర్ 14 కేటగిరిలో నాథన్ సందేష్ (8వ తరగతి), రిత్విక్ (6వ తరగతి) విద్యార్థులు అర్హత సాధించారు. రాబోయే పోటీల్లో ప్రతిభ కనబరిచేలా



ప్రోత్సహిస్తూ అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు అభినందించారు.

# వంగపల్లిలో పురుగుమందుల సురక్షిత వినియోగం పై రైతులకు అవగాహన

కమలాపూర్, ప్రభాత వార్త:

కమలాపూర్ మండలం వంగపల్లి గ్రామంలో బిసిఐ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో సురక్షిత పురుగుమందుల వాడకం పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. డబ్ల్యూడబ్ల్యూఎఫ్ ఇండియా, నవక్రాంతి ప్రోడ్యూసర్స్ ఆర్గనైజేషన్ నిర్వహించిన ఈ కార్యక్రమం పురుగుమందుల సరైన నిర్వహణ, వినియోగం పై రైతులకు అవగాహన కల్పించారు. డబ్ల్యూడబ్ల్యూఎఫ్ ప్రతినిధి కంచం అనిల్ పురుగుమందులను నిర్వహించేటప్పుడు భద్రతా చర్యల యొక్క ప్రాముఖ్యతను వివరించి చెప్పారు. పురుగుమందులను కొనేటప్పుడు రశీదులను పొందాలని, పత్తి పంటలకు జాతీయ స్థాయిలో ఆమోదించబడిన క్రిమిసంహారక మందులను మాత్రమే వాడాలని సూచించారు. పురుగుమందుల పిచికారీ చేసేటప్పుడు రక్షణ గేర్ (పిపిఈ కిట్లు) ధరించాలని సూచించారు. పురుగు మందు డబ్బాలను సరిగ్గా శుభ్రం చేసి పారవేయాలని, వివిధ రకాల పురుగుమందులను కలపడం మానుకోవాలని సూచించారు. బయోలాజికల్ కంట్రోల్ ఏజెంట్లు, భౌతిక పద్ధతులతో సహా సమగ్ర పెస్ట్ మేనేజ్‌మేంట్ పద్ధతులను అనుసరించమని



రైతులను ప్రోత్సహించారు. రైతులు తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి పురుగుమందులు పిచికారి చేసేటప్పుడు రక్షణ కవచాలను ధరిస్తారని బిసిఐప, ప్రతినిధులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రైతులకు పురుగుమందు పిచికారిలో రక్షణ కల్పించి (పిపిఈ) రక్షణ దుస్తులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిసిఐప ఫీల్డ్ అసిస్టెంట్ కంచం అనిల్, ఈరబోయిన సతీష్, పంగిడిపల్లి, వంగపల్లి గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.




# నేడు మల్యాలలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి శిబిరం

మల్యాల, ప్రభాత వార్త:

కోరుట్ల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రేకుర్తి కంటి వైద్యులచే ఈనెల 24న మంగళవారం మల్యాల క్రాస్ రోడ్డు వద్ద గల కొత్త సురేష్ పెట్రోల్ పంపు వద్ద ఉచిత నేత్ర శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కంటి చూపు మందగించి మోతే బిందు ఉన్న వారిని గుర్తించి వారికి ఆపరేషన్ నిమిత్తం రేకుర్తికి తరలించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు వారు తెలిపారు. ఆపరేషన్ కు అవసరమయ్యే వారు తమ ఆధార్‌కార్డుతో పాటు తెల్ల రేషన్‌కార్డు జిరాక్స్ కాపీలతో శిబిరానికి రావాలని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మల్యాల క్రాస్ రోడ్డు పెట్రోల్ బంక్ నిర్వాహకులు కొత్త సురేష్, సునీల్ లు కోరారు.

# స్వర్గీయ మాజీ ఎంపిటిసి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే, కార్పొరేషన్ చైర్మన్లు

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండలం కొండపాక గ్రామానికి చెందిన మాజీ ఎంపిటిసి ఆవాల మనమ్మ శనివారం అనారోగ్యంతో మృతి చెందగా తమ నాయకుల ద్వారా సమాచారం అందుకున్న హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, మాజీ టూరిజం చైర్మన్ శ్రీనివాస్, ఎస్‌సి కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ రాజేశ్వర్ రావు, మాజీ ఎంపిపి రేణుక తిరుపతి రెడ్డి తో వివిధ మండలాల నేతలు మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి మృతికి గల కారణాలను తెలుసుకోని ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

# ప్రజా ప్రభుత్వంలో ఉద్యమకారులకు దక్కిన అరుదైన గౌరవం

## గత ప్రభుత్వంలో ఉద్యమకారులకు, అమరుల కుటుంబాలకు మొండి చెయ్యి

వేములవాడ టౌన్, ప్రభాత వార్త:

సిఎం రేవంత్ రెడ్డి రవీంద్ర భారతిలో చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం, కోఠిలోని ఉమెన్స్ కాలేజీ కి చాకలి ఐలమ్మ పేరు పెట్టడం, చాకలి ఐలమ్మ మనుమరాలను బిసి కమిషన్ మెంబర్ గా నియమించడం ప్రజా ప్రభుత్వంలో ఉద్యమకారులకు దక్కిన గౌరమని అని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. సోమవారం వేములవాడ పట్టణంలో మడేలేశ్వర ఆలయ సమీపంలో రజక సహకార సంఘం వారి నూతన సంఘ భవన నిర్మాణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ హాజరై భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ.... గత ఎన్నికల సమయంలో నామినేషన్ దాఖలు వేసే ముందు మడేలేశ్వర స్వామి వారి ఆశీస్సులు తీసుకున్నానని, మొదట ప్రాధాన్యత క్రమంలో పట్టణ పరిధిలోని 32 సంఘాలకు నిధులు మంజూరు చేశామని, సామాజిక భవనాలు సమస్యల పరిష్కారానికి వేదికలుగా ఉపయోగపడతాయని తెలిపారు. గత ప్రభుత్వ హయంలో ఉద్యమకారులను, అమరుల కుటుంబాలకు వారు మొండి చెయ్యి చూపారని, గత ప్రభుత్వంలో కేసీఆర్ ఏనాడు కూడా మహాత్మ జ్యోతిరావు బాపులే వర్ధంతికి, జయంతికి కనీసం పూలమాల వేయలేదని అన్నారు. ప్రజా ప్రభుత్వంలో మహానీయులను స్ఫూర్తిగా తీసుకోని ముందుకు పోతున్నామని, ఉద్యమకారులకు పెద్దపీట వేస్తున్నామని తెలిపారు. రాహుల్ గాంధీ పాద యాత్ర సమయంలో దేశవ్యాప్తంగా జనాభా, కులగణన జరగాల్సిందేనని అన్నారు. దానికి అనుగుణంగా అసెంబ్లీ సమావేశాలలో బిసి కులగణన బిల్లును ప్రవేశపెట్టామని అన్నారు. సిఎం రేవంత్ రెడ్డి పదవి బాధ్యతలు స్వీకరించిన నాటి నుండి ఏ ఒక్కరోజు కూడా సెలవు తీసుకోకుండా ప్రతినిత్యం ప్రజల మధ్యలో ఉంటూ ప్రజలు, అధికారులు చెప్పేది వింటున్నాడని, ప్రతి సమస్య పరిష్కారానికి ఒక పాలసీ తీసుకొస్తున్నాడని అన్నారు. ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీల మేరకు ప్రతి పథకాన్ని అమలు చేశామని అన్నారు. గల్ఫ్ కార్మికులకు అండగా ప్రభుత్వం ఉందని, గతంలో టెంపులో చైర్మన్ గా ఉన్న సమయంలో రాజశేఖర్ రెడ్డి గల్ఫ్‌లో మరణించిన వారి కుటుంబాలకు ఒక లక్ష రూపాయల పరిహారం ఇచ్చారని, గల్ఫ్‌లో మరణించిన వారి కుటుంబాలకు కేసీఆర్ 5 లక్షల ఇస్తానని మోసం చేశారని పేర్కొన్నారు. గత తొమ్మిది సంవత్సరాలలో శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ లెక్కల ప్రకారం సుమారు రెండు వేలకు పైగా పార్థీవ దేహాలు వచ్చాయని అంచనా కానీ గత ప్రభుత్వం వారికి కనీసం నష్టపరిహారం కూడా ఇవ్వలేదని అన్నారు. తెలంగాణ చరిత్రలోనే ప్రజా ప్రభుత్వంలో వేములవాడ నియోజకవర్గంలో రెండు గల్ఫ్ బాధితులకు చెక్కులను పంపిణీ చేశామని, గల్ఫ్ కార్మికులకు కోసం సెప్టెంబర్ 17న జీవో తీసుకువచ్చామని, గల్ఫ్‌లో మరణించిన వారికి 5 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. గల్ఫ్ కుటుంబ సభ్యులకు గురుకులాల్లో ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని, గల్ఫ్ సమస్యలపై ప్రత్యేక సలహా మండలి ఏర్పాటు చేసి ప్రజా భవన్‌లో వారానికి రెండు రోజులు గల్ఫ్ ప్రవాసి దివాస్ ఏర్పాటు చేస్తామని, ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వం ముందుకు పోతుందని, కొందరు ప్రభుత్వం వచ్చిన నాటి నుండి ప్రభుత్వం కూలిపోతుందని



శాపానార్థాలు పెడుతూనే ఉన్నారని, 9 మాసాలలో కాంగ్రెస్ పార్టీ సమన్వయంతో ముందుకు పోవడం పట్ల బిజెపి, బిఆర్ఎస్ వారికి ఏం చేయాలో అర్థం కావడం లేదని, ప్రజా ప్రభుత్వాన్ని ఓర్వలేక విమర్శలు చేస్తున్నారని ఎద్దేవా చేశారు. గత ప్రభుత్వంలో ఏడు లక్షల కోట్ల అప్పులు చేశారని, ప్రతినెల 6000 కోట్ల మిత్తి కడుతున్నామని పేర్కొన్నారు. అలాగే గత ప్రభుత్వ హయంలో వేములవాడ వెనుకబడిపోయిందని, బ్రిడ్జి నిర్మాణానికి కనీసం భూ సేకరణ కూడా జరపలేదని, రంగురంగుల బ్రోచర్లతో ప్రజలను మభ్యపెట్టారని, రోడ్డు వెడల్పు, రాజన్న దేవాలయ అభివృద్ధి, కలికోట సూరమ్మ చెరువు, ముంపు గ్రామాల సమస్యలను ఏనాడు పట్టించుకోలేదని, మీ సేవకుడిగా ఉంటూ ప్రాధాన్యత క్రమంలో వేములవాడను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలోకి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి వార్త

పెద్దపల్లి, ఎలిగేడు, ధర్మారం, సుల్తానాబాద్, ఓదెల, కొత్తపల్లి, కొలనూర్, జూలపల్లి, కాల్వశ్రీరాంపూర్, గోదావరిఖని, అంతర్గాం, పాలకుర్తి, యైటింక్లైన్ కాలనీ

## గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీగా తనకు అవకాశం కల్పించండి

**- డాక్టర్ బండారి రాజ్‌కుమార్**

సుల్తానాబాద్, ప్రభాతవార్త.



కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా బరిలో ఉన్నానని, తనకు అవకాశం కల్పించాలని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఈసి మెంబర్, వైద్య రంగంలో అపార అనుభవం గల డాక్టర్ బండారి రాజ్‌కుమార్ కోరారు. సోమవారం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, శ్రీ వాణి డిగ్రీ కళాశాల లెక్చరర్లతో, మున్సిఫ్ కోర్టు న్యాయవాదులను కలిసి సమావేశం నిర్వహించి, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్రోల్మెంట్ ప్రక్రియ గురించి వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దాదాపు 5లక్షల ఎన్రోల్మెంట్ అయ్యే విధంగా తెలంగాణ గ్రాడ్యుయేషన్ అసోసియేషన్ పని చేస్తుందని, తనకు అవకాశం కల్పిస్తే ఉద్యోగ, నిరుద్యోగ సమస్యలపై శాసన మండలిలో పోరాడుతానని అన్నారు. అనంతరం పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే, బిసి ముద్దుబిడ్డ బిరుదు రాజమల్లు ఇటీవల మృతి చెందగా, వారి నివాసానికి వెళ్లి స్వర్గీయ బిరుదు రాజమల్లు భార్య సుశీల, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ సమతా రాధాకృష్ణ, కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## విద్యార్థుల్లో దాగున్న కళను ప్రోత్సహించేందుకు కళోత్సవాలు

**- జిల్లా విద్యాశాఖాధికారి జనార్ధన్ రావు**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

విద్యార్థుల్లో దాగున్న కళను ప్రోత్సహించేందుకు కళోత్సవాలను నిర్వహించనున్నట్లు జిల్లా విద్యాశాఖాధికారి జనార్ధన్ రావు ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్‌సిఈఆర్‌టి ఢిల్లీ వారు సమగ్ర శిక్ష అభియాన్ తెలంగాణతో కలిసి కళా ఉత్సవ్ వేదికను ఏర్పాటు చేశారని, ఈ మేరకు 2024-25 విద్యా సంవత్సరానికి గాను జిల్లా విద్యా శాఖ తరుపు నుంచి పోటీలు నిర్వహించడానికి ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. 9 నుంచి ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదివే విద్యార్థులు పాల్గొని ప్రతిభ చాటితే ప్రథమ స్థానంలో నిలిచిన విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో పోటీ పడుతున్నారని, అక్కడ ప్రథమ స్థాయిలో నిలిచిన వారు జాతీయ స్థాయిలో పాల్గొంటారని తెలిపారు. ఆరు కళలో పోటీలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ నెల 25, 26న మండల స్థాయిలో, 27, 28న జిల్లా స్థాయిలో, అక్టోబర్ నెలలో రాష్ట్ర స్థాయిలో, నవంబర్ నెలలో జాతీయ స్థాయిలో పోటీలు జరుగుతాయని తెలిపారు. పాఠశాల స్థాయిలో ప్రధానోపాధ్యాయులు, కళాశాల స్థాయిలో ప్రిన్సిపాల్స్ విద్యార్థులను ప్రోత్సహించి, పోటీల్లో పాల్గొనేలా చేయాలని సూచించారు.

## వరి పంట పరిశీలన

కాల్వశ్రీరాంపూర్, ప్రభాతవార్త :



కాల్వశ్రీరాంపూర్ మండలంలోని పెద్దంపేట గ్రామంలో వరి పంటలను మండల వ్యవసాయ అధికారి నాగార్జున సోమవారం పరిశీలించారు. గ్రామంలో పింగిలి శ్రీనివాస్‌రెడ్డి వరి పంటను పరిశీలనలో భాగంగా వరికి ఆకు ఎండు తెగులును గమనించారు. (బాక్టీరియా లీఫ్ బ్లైట్ బిఎల్‌బి) దీనికి ఒక ఒక ఎకరానికి 100 గ్రాములు ప్లాంట మైసిన్ పిచికారి చేయాలి, పాము పొడ తెగులుకు ఎకరానికి 400 ఎంఎల్ హెక్సా కెనజోల్ పిచికారి గాని ఒకవేళ తెగులు అధిక మోతాదులో ఉంటే క్లోరైడ్ పిచికారి చేయాలి రైతుల సూచించారు. మండలంలోని రైతులు సూచనలు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక రైతులు పాల్గొన్నారు.

## శరవేగంగా భారతీయ జనతాపార్టీ సభ్యత్వ నమోదు

జూలపల్లి, ప్రభాతవార్త :



జూలపల్లి మండలం పెద్దాపూర్ గ్రామంలో సోమవారం రోజున బిజెపి గ్రామశాఖ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు కొప్పుల మహేష్ పార్టీ సభ్యత్వ నమోదు ప్రక్రియ చేపట్టారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ భారతదేశం సుభిక్షంగా ఉండాలంటే మోదీ ప్రభుత్వాన్ని నాయకత్వాన్ని బలపరుస్తూ ప్రతి భారతీయుడు బిజెపి లో సభ్యులుగా చేరాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బూత్ అధ్యక్షులు కొక్కుల భద్రయ్య, గుర్రం అంజయ్య, సీనియర్ నాయకులు సంకెళ్ళ నర్సయ్య, తీగల అశోక్‌గౌడ్, బొజ్జ అంజయ్య, ఉయ్యాల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## అరుట్ల నరసింహాచార్యులకు రక్షక రత్న అవార్డు

ఓదెల, ప్రభాత వార్త:

పెద్దపల్లి జిల్లాలోనే అతిపెద్ద ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఓదెల శ్రీ మల్లికార్జున స్వామి ఆలయంలోని శ్రీ రామాలయ అర్చకులు అరుట్ల నరసింహాచార్యులకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తిరుపతిలో జరిగిన అర్చక జ్యోతిష సభలో తిరుమల, శ్రీకాళహస్తి దేవస్థాన ప్రధాన అర్చకుల చేతుల మీదుగా శ్రీరామాలయ అర్చకుడైన అరుట్ల నరసింహాచార్యులను ఘనంగా సత్కరించి అర్చక రత్న అవార్డు ను అందజేశారు. ఈ సందర్భంగా చిన్నతనం నుండే వారి తండ్రి నుండి ఆగమశాస్త్ర ఆరాధన విధానంను భక్తిశ్రద్ధలను పుణికి పుచ్చుకొని అంకిత భావంతో వారు చేస్తున్న సేవలను కొనియాడుతూ సత్కరించారు.

## ఘనంగా యూత్ కాంగ్రెస్ మాజీ జాతీయ కార్యదర్శి ఉట్ల వరప్రసాద్ జన్మదిన వేడుకలు

జూలపల్లి, ప్రభాతవార్త :



జూలపల్లి మండల కేంద్రంలో సోమవారం రోజున యూత్ కాంగ్రెస్ మాజీ మండల ప్రధాన కార్యదర్శి కోరేపు సంపత్ ఆధ్వర్యంలో యూత్ కాంగ్రెస్ మాజీ జాతీయ కార్యదర్శి ఉట్ల వరప్రసాద్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షులు మానుమండ్ల శ్రీనివాస్, మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు ఫకీర్ మహమ్మద్, ముమ్మడి రవి, కొట్టె సంజీవ్, వేల్పుల లింగయ్య, నేరువాట్ల మహేందర్, గుండా సాగర్, నేరువాట్ల రాజయ్య, తదితరులు పాల్గొన్నారు.

## లేబర్ కోడ్లను రద్దు చేయాలి

ఎలిగేడు, ప్రభాతవార్త :



కార్మికుల హక్కులను కాలరాసే విధంగా కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని సోమవారం మండలంలోని గ్రామపంచాయతీ సిబ్బంది అంబేద్కర్ చౌరస్తా వద్ద నిరసన చేపట్టారు. లేబర్ కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ఇరుగురాళ్ల లచ్చయ్య, దేవేందర్, తీట్ల శ్రీనివాస్, చంద్రయ్య, సత్యనారాయణ, చిరంజీవి, మల్లయ్య, నరసయ్య, శేఖర్లతో పాటు గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## నల్లబ్యాడ్జీలు ధరించిన టిబిజికెఎస్ నిరసన

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



సింగరేణి కార్మికులకు లక్షలాది రూపాయలు నష్టం చేకూరేలా లాభాల వాటాలో కోత విధించడం పట్ల రాష్ట్ర ప్రభుత్వ చర్యలకు నిరసనగా టిబిజికెఎస్ ఆర్జీ 2 ఉపాధ్యక్షులు ఐలి శ్రీనివాస్ ఆధ్వర్యంలో గనులు, డిపార్ట్‌మెంట్‌లపై నాయకులు, కార్మికులు నల్లబ్యాడ్జీలు ధరించి సోమవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసు రామ్మూర్తి మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వం చేయని దుర్మార్గమైన పనిని సిఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం చేసిందని అన్నారు. సింగరేణి కార్మిక వర్గాన్ని మోసం చేస్తూ దాదాపు ప్రతి కార్మికునికి రెండు లక్షల రూపాయల ఆర్థిక నష్టానికి గురయ్యే విధంగా లాభాల్లో కోత విధించడం జరిగిందని, దీనిపై కార్మిక వర్గం పెద్ద ఎత్తున ఉద్యమించాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రభాకర్ రెడ్డి, ఐ.సత్యం, బేతి చంద్రయ్య, అబ్బు శ్రీనివాస్ రెడ్డి, దాసం సురేందర , గని, తిరుపతి, వెంకటేష్, శ్రీనివాస్, లింగారెడ్డి, కొమురయ్య, నరేష్, శశాంక్, రాములు, కనకయ్య, సంపత్ రెడ్డి, రవి, రమేష్, నరేందర్, రామశర్మ, తిరుపతి తదితరులున్నారు.

## మినీ ట్యాంక్ బండ్ వద్ద శ్రమదానం

పెద్దపల్లి, ప్రభాతవార్త.



స్వచ్ఛ సర్వేక్షన్ 2024 స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాల్లో భాగంగా పెద్దపల్లి పట్టణంలోని మినీ ట్యాంక్ బండ్ చెరువు వద్ద సోమవారం శ్రమదానం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ సిబ్బంది మినీ ట్యాంక్ బండ్‌పై చెత్తా చెదారాన్ని, ప్లాస్టిక్ కవర్లను తొలగించారు. అదేవిధంగా ప్రగతి నగర్ కిషన్ బాగ్ హిందూ శ్మశాన వాటికలో వన మహోత్సవంలో భాగంగా మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## లేబర్ కోడ్ ప్రతుల దహనం

గోదావరిఖని, ప్రభాతవార్త.

సెప్టెంబర్ 23ను బ్లాక్ డే గా పాటిస్తూ సింగరేణి ఆర్జీ 1 పరిధిలోని జిడికె 2వ గనిలో నాలుగు లేబర్ కోడ్ ప్రతులను కార్మిక సంఘాల నాయకులు సోమవారం దహనం చేశారు. ఈ సందర్భంగా హెచ్ఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రియాజ్ అహ్మద్, ఐఎఫ్‌టియు రాష్ట్ర నాయకులు నరేష్, సిఐటియు నాయకులు ఎం.శ్రీనివాస్ మాట్లాడుతూ 29 కార్మిక చట్టాలను రద్దు చేసి, వాటి స్థానంలో లేబర్ కోడ్లను కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో ప్రజాస్వామ్య పద్ధతిలో చర్చలు జరపకుండా ఆమోదించిందని అన్నారు. లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని అనేకసార్లు సమ్మెలు, ఉద్యమాలు జరిగినప్పటికీ బిజెపి ప్రభుత్వం లెక్క చేయలేదని, అందుకే ఈ బ్లాక్ డే నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘాల నాయకులు జక్కుల నారాయణ, కొమురయ్య, రామచందర్, శ్రీధర్, కరీం, రాజేష్, కిరణ్, సంపత్, రామకృష్ణ, ప్రసాద్, మీర్జా ఫయాజ్ బేగ్, శేఖర్, రాయపోశం తదితరులున్నారు.

# నీటిపారుదలశాఖ డి.ఇ.,ఇ.ఇ. లను తక్షణమే సస్పెండ్ చేయాలి

– కుంట శిఖం భూమిపై తప్పుడు రిపోర్టులు

– ఎఐఎఫ్‌బి జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి శేఖర్

**చొప్పదండి ప్రభాతవార్త:** చొప్పదండి పట్టణంలోని బ్రాహ్మణకుంట శిఖం భూమిపై తప్పుడు రిపోర్టులు సమర్పించిన నీటిపారుదల శాఖ డి.ఇ., ఇ.ఇ. లను తక్షణమే సస్పెండ్ చేయాలని ఎఐఎఫ్‌బి జిల్లా ప్రధాన కార్యదర్శి బండారిశేఖర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు నీటిపారుదల శాఖ చీఫ్ ఇంజనీర్ సుధాకర్ రెడ్డి, అశోక్‌కుమార్‌లకు ఫిర్యాదు చేసి మాట్లాడారు. చొప్పదండి పట్టణంలోని బ్రాహ్మణకుంట శిఖం భూమి యద్దేచ్ఛగా కబ్జాకు గురి అవుతున్న అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. పట్టా నెంబరు చూపుతూ కుంట శిఖం భూమిలో ప్లాట్ల అమ్మకాలు చేస్తూ కోట్ల రూపాయలు దండుకుంటున్నారని ఆరోపించారు. శిఖం పక్కనే పట్టా భూమి సర్వె నెంబరు 301 ని చూపుతూ దాని పక్కనే బ్రాహ్మణకుంట శిఖం భూమి సర్వెనెంబరు 300 లో ప్లాట్ల విక్రయాలు జరుపుతున్నారని అన్నారు. నీటి పారుదల శాఖ డి.ఇ.,ఇ.ఇ.లకు ఫిర్యాదు చేసిన వారు పట్టించుకోకుండా రియల్ ఎస్టేట్ మాఫీయా చేస్తున్న కబ్జాదారులతో కుమ్మక్కై ఎఫ్‌టిఎల్ బఫర్‌జోన్ చెరువుశిఖంలోనే నిర్ణయించడం సిగ్గుచెటని విమర్శించారు. తాను సమాచార హక్కు చట్టం ద్వారా నీటిపారుదల శాఖకు దరఖాస్తు చేయగా నీటిపారుదల శాఖ



డి.ఇ. తమ శాఖ నుండి బ్రాహ్మణకుంటకు ఎఫ్‌టఎల్ బఫర్‌జోన్ నిర్ణయించలేదని అధికారికంగా లిఖితపూర్వకంగా తనకు సమాచారం అందించారని తెలిపారు. తాను చొప్పదండి తహసీల్దార్ కార్యాలయంలో సమాచార హక్కు చట్టం ద్వారా నీటిపారుదల శాఖ డి.ఇ. అధికారికంగా బ్రాహ్మణ కుంట చెరువు శిఖంలోనే ఎఫ్‌టిఎల్ బఫర్‌జోన్ నిర్ణయించారని దానికి సంబందించిన మ్యాపు కూడా లికిత పూర్వకంగా అందజేశారని తెలిపారు. దీనితో చెరువు శిఖం చేసిన కబ్జాదారులతో డి.ఇ.,ఇ.ఇ.లు కుమ్మక్కయ్యారని స్పష్టంగా తెలుస్తుందని అన్నారు. దీనివెనుక పెద్దఎత్తున డబ్బులు చేతులు మారినట్లు అనుమానంగా ఉందని ఆరోపించారు. ఇద్దరు అధికారులు గత నాలుగు ఐదు సంవత్సరాల నుండి నీటిపారుదల శాఖలో పెద్దఎత్తున అవినీతి అక్రమాలు చేస్తు అడ్డగోలుగా అదాయానికి మించి డబ్బులు సంపాదించినట్లు ఆరోపణలు ఉన్నాయని తెలిపారు. వీరిపైన తనవద్ద ఉన్న అదారాలతో ఇన్‌కామ్ టాక్స్ అధికారులకు ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నీటిపారుదల శాఖ డి.ఇ., ఇ.ఇ.లు ఎఫ్‌టిఎల్ బపర్ జోన్ రిపోర్టు ఇచ్చేముందు ప్రభుత్వ నిబంధనలు ఏమి పాటించకుండా కబ్జాదారులకు రియల్ ఎస్టేట్ చేసుకునేవారికి అనుకూలంగా రిపోర్టు ఇవ్వడం దుర్మర్గామని అన్నారు. శిఖం భూములను కాపాడవల్సిన నీటిపారుదల శాఖ డి.ఇ., ఇ.ఇ. అధికారులే కబ్జాదారులతో కుమ్మక్కయ్యారని తెలిపారు. వీరిద్దరిపైన తక్షణమే చర్యలు తీసుకుని విజిలెన్స్ అదికారులతో సమగ్ర విచారణ చేయాలని డిమాండ్ చేశారు. చొప్పదండి పట్టణంలోని బ్రాహ్మణ కుంట శిఖం భూమి రీ సర్వే నిర్వహించి ఎఫ్‌టిఎల్ బఫర్ జోన్‌లను హద్దులను నిర్ణయించాలని కోరారు. చెరువు శిఖం భూములలో ఎవరైనా నిర్మాణాలు చేస్తే ఆ నిర్మాణాలను కూల్చివేయాలని చెరువు శిఖం భూములను కబ్జాదారుల నుండి కాపాడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలోజిల్లా కమిటి సభ్యులు కె భద్రినేత, బెక్కంటి రమేష్, తదితరులు పాల్గోన్నారు.

చొప్పదండి వార్త

# డబుల్ బెడ్‌రూమ్‌లను పూర్తి చేయాలని బిజెపి దర్నా

చొప్పదండి ప్రభాతవార్త:



చొప్పదండి మండల పరిధిలోని ఆర్నకొండ, చొప్పదండి పట్టణంలో అసంపూర్తిగా ఉన్న డబుల్‌బెడ్‌రూమ్ నిర్మాణాలు తక్షణమే పూర్తి చేసి అర్హులైన లబ్దిదారులకు కేటాయించాలనే డిమాండ్ చేస్తూ బిజెపి ఆద్వర్యంలో మండల తహసీల్దార్ కార్యాలయము ముందు దర్నా నిర్వహించి తహసీల్దార్ పి. నవీన్‌కుమార్‌కు వినతిపత్రం అందజేసి మాట్లాడారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అథితిగా హజరైన మాజీ ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు బిజేపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాద్యాక్షులు సింగిరెడ్డి క్రిష్ణారెడ్డి మాట్లాడుతూ చొప్పదండి పట్టణంలో 169 మంది లబ్దిదారులను ఎంపిక చేసి 9 కోట్ల అంచనవ్యయంతో నిర్మిస్తున్న డబుల్ బెడ్‌రూమ్‌ల పనులు మద్యలోనే నిలిపివేసినారని ఆరోపించారు. ప్రతి ఇంటికి తాగునీరు ఉచిత కరెంటు లేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజేపి జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మినారాయణ, జిల్లా కార్యదర్శి చేపూరి సత్యనారాయణ, నాయకులు మొగిలి సారయ్య, జక్కుల శంకర్, రాజన్నల రాజు, తోట కోటేష్, బైరగోని కిట్టుగౌడ్, గుండేటి శివకృష్ణ, తాడూరి రామకృష్ణ, జిట్ట కుమార్, గుర్రం సమర్ రెడ్డి, పెద్ది వీరేశం, అనుకారి సాయిక్రిష్ణ, చల్లా అనూష్, పొన్నాల అజయ్, లక్ష్మి, శారద, విజయలక్ష్మి, బోయిని శాంత, కడారి కనుకమ్మ, పానుపాటి శాంత, మాచర్ల లక్ష్మి, తదితరులు పాల్గోన్నారు.

# దళితులు ఐక్యంగా ఉంటేనే రాజ్యాధికారం సిద్దిస్తుంది

– అగ్రవర్ణాలు వారి స్వలాభం కోసం విడదీస్తున్నారు.

– వర్గీకరణపై సుప్రీంకోర్టు పునరులోచించాలి

– మాలమహానాడు రాష్ట్ర కార్యదర్శి తాళ్ల వెంకన్న



**చొప్పదండి ప్రభాతవార్త:** దళితులందరూ ఐక్యంగా ఉంటేనే రాజ్యాధికారం సిద్దిస్తుందని మాలమహానాడు రాష్ట్ర కార్యదర్శి తాళ్ల వెంకన్న అన్నారు. ఈమేరకు చొప్పదండి పట్టణంలో మాల మహానాడు మండలశాఖ అద్యక్షులు కునమల్ల చంద్రయ్య అద్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గోని మాట్లాడారు. కొన్ని రాజకీయ పార్టీలు దళితులు ఐక్యంగా ఉంటే వారి కార్యకలాపాలు కొనసాగవని దళితులను విడగొడితే వారి పబ్బం గడుపుకోవచ్చని దళితుల మద్య చిచ్చు రేపుతున్నారని విమర్శించారు. దళితుల ఐక్యత ఉంటే రాజ్యాధికారాన్ని చేజిక్కుంచుకోవచ్చని తెలిపారు. విభజించి పాలించాలనే లెక్కలు అగ్రవర్ణాల గొప్పెట్లో బాగా ఉంటాయని అన్నారు. దళితులు ఆర్తిక స్వవలంబన దిశగా ఆలోచన చేయాలని సూచించారు. విద్యారంగంపై ప్రత్యేక శ్రద్ద చూపి ప్రతి విద్యార్థి విద్య మద్యలో అగకుండా కొనసాగేలా చూడాల్సి నబాద్యత ప్రతి ఒక్కరిపై ఉంటుందన్నారు. ప్రభుత్వం నుండి అందిస్తున్న ఉపకారవేతనాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. విద్య ఉంటేనే సమాజంలో గుర్తింపు ఉంటుందని విద్యలేనివారు గుర్తించబడరని అన్నారు. విదేశాలలో కూడా దళిత విద్యార్థులు అధిక సంఖ్యలో అభ్యసించేలా విద్య వంతులు, మేదావులు ప్రోత్సహించాలని కోరారు. అంబేద్కర్, మహాత్మ జ్యోతిరావుపూలే, సావిత్రిబాయ్ లాంటి మహనీయులను అదర్శంగా తీసుకుని వారి అశయా లను నెరవేర్చే దిశగా మన దళిత బిడ్డలను తయారు చేసి సమాజంలో ఎదిగేలా చేయాలని అన్నారు. దళితుల మద్య చిచ్చు పెట్టాలనే ఉద్దేశ్యం తోనే వర్గీకరణ అంశాన్ని లెవనేత్తుతున్నారని బిఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగంలో ఎక్కడ కూడా వర్గీకరణ లేదన్నారు. దళితులు ఐక్యంగా ఉండవద్దని కొన్ని రాజకీయ పార్టీలు కూడగట్టుకుని విభజిస్తున్నారని తెలిపారు. సుప్రీంకోర్టు వర్గీకరణ విషయంలో పునరులోచించాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై రాష్ట్రవ్యాప్తంగా త్వరలో అవగాహన సమావేశాలను నిర్వహించి దళితులను అవగాహన పరుస్తామని తెలిపారు.

# గురుకుల సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతి...

తిమ్మాపూర్.ప్రభాత వార్త:



గురుకుల సమస్యలు పరిష్కరించాలని కరీంనగర్ జిల్లా యూటీఫ్ అద్యక్షులు ముల్కల కుమార్ ఆద్వర్యంలో సోమవారం మహాత్మానగర్‌లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 700 వందలకు పైగా గురుకులాలు అద్దె భవనాల్లో అరకొర వసతులతో కొనసాగున్నాయని, పాఠశాలల పని వేళలు సవరించాలని, ఉపాధ్యా యుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని కోరారు. ఎమ్మెల్యే కవ్వంపల్లి మాట్లాడుతూ గురుకుల సమస్యలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకవెళ్లి త్వరగా పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో అద్యక్షులు ముల్కల కుమార్, సెక్రటరీ జావిద్, టీఎంరీస్ రాష్ట్ర సెక్రటరీ భూపేందర్ కౌర్, ఉమ్మడి కరీంనగర్ జిల్లా అద్యక్షులుతిరుపతి, ఉపాధ్యక్షులు స్వామి, సెక్రటరీలు, ఓ. శ్రీనివాస్, రత్నాకర్ తదితరులు పాల్గోన్నారు.

# లడ్డును అపహస్యం చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

– ఆలయ ప్రధానార్చకులు సింహచలం జగన్‌మోహన్‌స్వామి



చొప్పదండి ప్రభాతవార్త: తిరుమల తిరుపతి దేవస్థానంలో ప్రపంచ వ్యాప్తంగా అత్యంత భక్తి శ్రద్దల మద్య స్వీకరించే లడ్డును అపహస్యం చేసిన వారిని తక్షణమే గుర్తించి కఠినంగా శిక్షించాలని చొప్పదండి పట్టణంలోని జ్ఞాన సరస్వతి ఆలయ ప్రధాన అర్చకులు సింహచలం జగన్‌మోహన్ స్వామి, శ్రీబాష్యం నవీన్‌కుమార్‌లు కోరారు. నిత్యం ముప్పై లక్షల నుండి కోటికిపైగా భక్తులు శ్రీ ఏడుకొండల వారి దర్శనం చేసుకుని పునితులౌతరని స్వామివారి దర్శనంతోనే భక్తుల తనువంత తన్మయం చెందుతుందనిఅన్నారు. అనంతరం ఆలయంలో లభించే లడ్డును కళ్లకు అద్దుకుని భక్తి శ్రద్దలతో స్వీకరిస్తారని అన్నారు. అలాంటి లడ్డులో హిందు ధర్మానికి వ్యతిరేకంగా కల్తి కొవ్వులను కలిపి అపహస్యం చేసిన వారిని తక్షణమే శిక్షించాలని డిమాండ్ చేశారు.

# కాంగ్రెస్ నాయకున్ని పరామర్శ

పెగడపల్లి- ప్రభాతవార్త :

ఆనారోగ్య కారణాలతో ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్న కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు, జిల్లా ఉపాధ్యక్షులు ఓరుగల శ్రీనివాస్‌ను కాంగ్రెస్ పార్టీ నాయకులు సోమవారం పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బుర్ర రాములుగౌడ్, ఉపాధ్యక్షులు సంది మల్లారెడ్డి, నాయకులు పూసాల తిరుపతి, కడారి తిరుపతి, చెట్ల కిషన్, దీకొండ మహేంధర్, కట్ల సత్తయ్య, శ్రీరామ్ అంజయ్య, తడగొండ తిరుపతి, నీరటి రాజేంధర్, ఎడ్ల శ్యాంసుందర్ రెడ్డి, తడగొండ లక్ష్మణ్, బాదినేని మల్లయ్య, పుల్కం జలపతి తదితరులు ఉన్నారు.



# సామాజిక భవనాలు సమస్యల పరిష్కారానికి వేదికలు

**- రజక సంఘం నూతన భవనానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే**

వేములవాడ, ప్రభాతవార్త.



సామాజిక భవనాలు సమస్యల పరిష్కారానికి వేదికలా ఉంటాయని వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. పట్టణంలోని మడలేశ్వర స్వామి ఆలయ సమీపంలో సోమవారం రజక సంఘం నూతన భవనానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నామని అన్నారు. మొదటి ప్రాధాన్యత క్రమంలో పట్టణ పరిధిలో 32 సంఘాలకు నిధులు మంజూరు చేశామని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్ని కుల సంఘాల పట్ల అభివృద్ధి విషయంలో చిత్తశుద్ధితో ఉన్నారని పేర్కొన్నారు. మహిళా యూనివర్సిటీకి చాకలి ఐలమ్మ పేరు పెట్టిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదని అన్నారు. ప్రజా ప్రభుత్వంలో ఉద్యమకారులకు గౌరవం దక్కుతుందని అన్నారు. ముఖ్యమంత్రి కేటాయించిన పది కోట్ల నిధులను నియోజక వర్గ అభివృద్ధికి కేటాయిస్తున్నామని అన్నారు. వేములవాడ నియోజక వర్గం అభివృద్ధిపై చిత్తశుద్ధితో ఉన్నామని చెప్పారు. మీ సేవకుడిగా ఉంటూ వేములవాడను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రజక సంఘం అధ్యక్షులు, సభ్యులున్నారు.

# పొట్టి శ్రీరాములు వారసత్వాన్ని కాపాడండి

కమలాపూర్, ప్రభాత వార్త:



హైదరాబాద్ లోని తెలుగు యూనివర్సిటీకి పొట్టి శ్రీరాములు పేరునే కొనసాగించాలని కోరుతూ కమలాపూర్ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు భూపతి రాజు ఆధ్వర్యంలో సిఎం రేవంత్ రెడ్డి కి విన్నపం చేస్తూ సోమవారం తహశీల్దార్ కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా కమలాపూర్ పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కొనిశెట్టి మునీందర్ మాట్లాడుతూ... ఒకప్పుడు మద్రాసు రాష్ట్రంలో ఇబ్బందులు గురవుతూ నానా అగచాట్లు పడుతున్న తెలుగు ప్రజలందరిని ఒక్కచోటికి చేర్చాలనే లక్ష్యంతో తెలుగు ప్రజలందరికి ఒక ప్రత్యేక రాష్ట్రం కావాలనే పట్టుదలతో 58 రోజుల పాటు అమరణ నిరాహార దీక్ష చేసి అసువులు బాసిన పొట్టి శ్రీరాములు పేరును తెలుగు విశ్వవిద్యాలయానికి కొనసాగించాలని, రాష్ట్ర ప్రభుత్వం ఆతడి పేరు మార్చేందుకు సిద్ధపడడం చాలా దురదృష్టసంఘటనని, పొట్టి శ్రీరాములు ఒక ప్రాంతానికి పరిమితమైన వ్యక్తి కాదని, పోరాడి అసువులు బాసిన మహా మేధావి అని అన్నారు. విభజన అనంతరం ప్రస్తుత ఆంధ్ర ప్రదేశ్ లో కూడా తెలుగు విశ్వవిద్యాలయం శాఖలు కొనసాగుతున్నాయని, రాష్ట్ర సిఎం కాంగ్రెస్ ప్రభుత్వం తమ వైఖరీని మార్చుకోవాలని హెచ్చరించారు. ఒక మహనీయుని పేరు తొలగించేటప్పుడు వారి త్యాగరీతిని, వారి పూర్వపరాలు పరిశీలించాలని, తమకు ఇష్టమైన వారి పేర్లు పెట్టడం సంప్రదాయం కాదని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం సురవరం ప్రతాప రెడ్డి పేరును వేరే సంస్థకు గాని లేదా నూతనంగా ఏర్పాటు చేసే మరో సంస్థకైనా పెట్టుకోవచ్చునని తెలిపారు. ప్రభుత్వం మొండి వైఖరి విడనాడి శ్రీరాములు పేరు కొనసాగించాలని, లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆర్యవైశ్యులందరూ ఉద్యమించక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల సంఘం అధ్యక్షులు భూపతి రాజు, పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కొనిశెట్టి మునీందర్, వైశ్య సంఘం నాయకులు నూక సాంబమూర్తి, భూపతి ప్రవీణ్, శివ శంకర్, శింగిరి కొండ యుగంధర్, దొంతుల నాగేశ్వర్ రావు, తోడుపునూరి జగదీశ్వర్, దోమకుంట్ల ఓం ప్రకాష్, మాడిశెట్టి రమేష్, నంగునూరి సాగర్ బాబు, నూక వీరభద్రయ్య, రమేష్, కృష్ణమూర్తి, మాడిశెట్టి సంపత్, అల్లాడి వేణు, ఉప్పుల ఓం ప్రకాష్, గుండా రాజు తదితరులు పాల్గొన్నారు.

# రుణమాఫీ కానీ రైతులు అధైర్యపడవద్దు

**- ఎమ్మెల్యే సత్యనారాయణ**

**- సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు లబ్ధిదారులకు అందజేత**

శంకరపట్నం, ప్రభాత వార్త:



రుణమాఫీ కానీ రైతులు అధైర్యపడవద్దని, బ్యాంకుల సాఫ్ట్‌వేర్ ప్రాబ్లమ్ తో రైతులకు రుణమాఫీ కాలేదని, అర్హులైన రైతులకు రుణమాఫీ అవుతుందని ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ పేర్కొన్నారు. శంకరపట్నం మండల కేంద్రంలోని రైతు వేదికలో సోమవారం లబ్ధిదారులకు సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు, ట్యూషన్ అభియాన్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మానకొండూరు ఎమ్మెల్యే, డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ హాజరై మాట్లాడుతూ.... అర్హులైన రైతులకు రుణమాఫీ అవుతుందని, సిఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో అర్హులైన ప్రతి కుటుంబ సభ్యులకు సంక్షేమ పథకాలు అందుతాయని పేర్కొన్నారు. ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీ హామీలకు కట్టుబడి ఉందని, గిట్టని బిఆర్ఎస్ నాయకులు పార్టీ పై బురదజల్లుతున్నారని ఆయన ఆరోపించారు. అనంతరం అంగన్‌వాడీ టీచర్ల పరిచయ కార్యక్రమంలో అంగన్‌వాడీ కేంద్రాలలో కరెంటు సమస్య ఉందని, అంగన్‌వాడీ టీచర్లు చెప్పగా వారంలోగా కరెంటు ఏఏ కేంద్రాలలో లేదో అక్కడ కరెంటు ఇప్పించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ బత్తుల భాస్కర్, మండల పరిషత్ సూపరిండెంట్ రాఘవేంద్ర రెడ్డి, ఎంపిఓ ప్రభాకర్, మాజీ జడ్పిటిసి బత్తిని శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గోపగాని బసవయ్య గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి గట్టు తిరుపతి, కొత్తగట్టు ఆలయ చైర్మన్ ఉప్పుగళ్ళ మల్లారెడ్డి, ఎస్‌సి సెల్ మండల అధ్యక్షులు బొజ్జ చంద్రమౌళి, బిసిల అధ్యక్షులు నాంపల్లి తిరుపతి, నాయకులు వల్లె పాపిరెడ్డి, కీసర సంపత్, కీసర వెంకటేష్, జనగాం శ్రీనివాస్, దుర్గపు తిరుపతి, సదానందం, దేవుని కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మీపూర్‌లో రైతులకు అవగాహన సదస్సు

మానకొండూర్, ప్రభాతవార్త :



మండల పరిధిలోని ఊటూర్ ప్రాథమిక సహకార సంఘం లక్ష్మీపూర్ గ్రామంలో బేయర్ కంపనీ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన సదస్సు సోమవారం నిర్వహించారు. వరిపంట పొలాలకు వచ్చే చీడపీడ పురుగులు తెగులు, దోమకాటు, మోగిపురుగు, నేటివో సుడిదోమ నివారణపై అవగాహన కల్పించారు. వరి పంటకు రోగం వస్తే వెంటనే మందులు పిచికారి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బేయర్ కంపెనీ ప్రతినిధులు, టెరిటరీ మార్కెటింగ్ మేనేజర్ విక్రమ్‌రెడ్డి, సూపర్‌వైజర్ సంపత్, కరీంనగర్ ఎఫ్ఓఎస్ శ్రీకాంత్, బాబు, లక్ష్మీపూర్, వేగురుపల్లి గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# నల్ల చట్టాలను రద్దు చేయాలని ధర్నా

గోదావరిఖని, ప్రభాతవార్త.

కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన కార్మిక వ్యతిరేక నల్ల చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ 23న బ్లాక్ డేగా పాటిస్తూ కేంద్ర, రాష్ట్ర కార్మిక సంఘాల పిలుపులో భాగంగా హైదరాబాద్‌లోని ఆర్ఎల్‌సిలో తలపెట్టిన ధర్నాలో ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న పిఎఫ్, ఇఎస్ఐ, గ్రాట్యూటీ, వారాంతపు సెలవు, అదనపు పనికి అదనపు వేతనం, కనీస వేతనం, సమాన పనికి సమాన వేతనం, వేతన ఒప్పందాలు మొదలైన వాటి స్థానంలో వర్కింగ్ కండిషన్ కోడ్, పారిశ్రామిక సంబంధాల కోడ్, సామాజిక భద్రత కోడ్, వేతన కోడ్ కొత్త లేబర్ కోడ్స్ తెచ్చారని, ఇవి అమలైన కార్మికులకు ప్రస్తుతం ఉన్న హక్కులను కోల్పోతారని అన్నారు. ఐఎన్‌టియుసి జాతీయ కార్యదర్శి బాబర్ సలీం పాషా, నాగన్న గౌడ్, విజయ్ కుమార్ యాదవ్, మల్లేష్ తదితరులున్నారు.

# వేములవాడ వార్త

## రాజన్న ఆలయంలో భక్తుల రద్దీ

వేములవాడ, ప్రభాతవార్త.



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో సోమవారం భక్తుల రద్దీ నెలకొంది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో ఆలయ ప్రాంగణాలన్నీ కిటకిటలాడాయి. భక్తులు పవిత్ర ధర్మ గుండంలో పుణ్య స్నానాలు ఆచరించి మొక్కులు చెల్లించుకొని క్యూలైన్ల ద్వారా స్వామివారిని దర్శించుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.

## మందుబాబులకు అడ్డాగా అంగన్‌వాడీ కేంద్రం

చందుర్తి, ప్రభాతవార్త.



చందుర్తి మండలం ఆశిరెడ్డిపల్లి అనుబంధ గ్రామం గొల్లపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో మందు బాబులు హంగామా సృష్టిస్తున్నారు. ప్రతి రోజు రాత్రి మందుబాబులు మద్యం తాగుతూ ఖాళీ సీసాలను అక్కడే వదిలేయడంతో అంగన్‌వాడీ కేంద్రానికి వచ్చే చిన్నారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అంగన్‌వాడీ కేంద్ర పరిసర ప్రాంతంలో యువకులు ప్రతి రోజు మందు సీసాలతో విందులు చేసుకొని, అక్కడే ఖాళీ సీసాలను వదిలేయడంతోపాటు కొన్ని సీసాలను పగలగొడుతున్నట్లు అంగన్‌వాడీ ఉపాధ్యాయురాలు మంగ తెలిపారు. ఇప్పటికైనా పోలీసులు రాత్రి పూట గ్రామంలో గాలింపు చర్యలు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :

జగిత్యాల పట్టణ 41వ వార్డు నాయకులు కొత్తకొండ తిరుపతిగౌడ్ ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.జగిత్యాల పట్టణ 28వ వార్డుకు చెందిన కొత్తకొండ సాయికృష్ణగౌడ్(37) జీవనోపాధి కోసం కువైట్ దేశం వెళ్లి గుండెపోటుతో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరార్శించిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్.ప్రభుత్వ పరంగా ఆదుకుంటామని,గల్ఫ్ కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని భరోసా ఇచ్చారు.వెంట వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్,కౌన్సిలర్‌లు కప్పల శ్రీకాంత్,పద్మావతిపవన్,అంజయ్యగౌడ్,వార్డు నాయకులు,తదితరులు ఉన్నారు.



# బిఆర్ఎస్ నాయకులు నిరాదారణ ఆరోపణలు మానుకోవాలి

**- గతంలో ఆరోపణలు ఎదుర్కొన్న వారిని ఎందుకు సస్పెండ్ చేయలేదు**

**- మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అయిలి ప్రసాద్**

మంథని రూరల్ - ప్రభాతవార్త



బిఆర్ఎస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీపైన తమ నాయకునిపై ఆధారాలు లేని నిరాదార ఆరోపణలు చేస్తున్నారని అవగాహన లేకుండా ఆరోపణలు చేస్తే సహించేది లేదని గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో జంట హత్యల కేసులోఆరోపణలు ఎదుర్కొన్న నాయకున్ని పార్టీ ఎందుకు సస్పెండ్ చేయలేదని కాంగ్రెస్ పార్టీ మండల అద్యక్షుడు అయిలి ప్రసాద్ పేర్కొన్నారు. సోమవారం మంథని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మంథని నియోజకవర్గంలో తమ నాయకుడు శ్రీధర్‌బాబు నీతివంతమైన పాలన అందించాడు కాబట్టే 5సార్లు ఎమ్మెల్యేగా విజయం సాధించారని అన్నారు. అక్రమ వసూళ్లు చేస్తున్న ఎంతటి వారినైన చట్టం శిక్షిస్తుందని ఇనుముల సతీష్ అధికార ప్రతినిధి కాదన్న విషయాన్ని బిఆర్ఎస్ నాయకులు గుర్తుంచుకోవాలన్నారు. భాదితులు ఎవరైన ఉంటే నిర్భయంగా వచ్చి ఫిర్యాదుచేయాలని పోలీసులు పత్రికాముఖంగా కోరిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీకి అ క్రమ వసూళ్లకు ఏలాంటి సంబంధం లేదని సతీష్ వ్యవహారం గురించి పార్టీ పెద్దలకు లేఖరాయటం జరిగిందన్నారు. ఏం చర్య తీసుకోవాలన్నది పార్టీ నిర్ణయిస్తుందన్నారు. మంథని మదూకర్ హత్యలో బిఆర్ఎస్ నాయకులు ఎందుకు ఆనాడు స్పందించలేదన్నారు. చట్టం తన పనితాను చేసుకుంటూ పోతుందన్నారు కదా అని ఆయన గుర్తు చేశారు. వామన్‌రావు దంపతుల హత్యకేసులో నిందితులుగా ఆరోపణలు ఎదుర్కొంటున్న పుట్ట మధును బిఆర్ఎస్ పార్టీ నుండి ఎందుకు సస్పెండ్ చేయలేదో తెలుపాలని ఆయన ప్రశ్నించారు. మంథని ప్రాంతంలో అనేక అక్రమ వసూళ్లకు పాల్పడింది బిఆర్ఎస్ పార్టీ నాయకులు పుట్ట మదు అనుచరులేనని ఆయన అరోపించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు జనగామ నర్సింగరావు, మంథని సత్యం, నూకల బానయ్య, ఎరుకల ప్రవీణ్, పెండ్రి ప్రభాకర్‌రెడ్డి, ఆజీంఖాన్, సాదుల శ్రీకాంత్, కుదుదుల వెంకన్న, పోలు శివ, రాంరాజశేఖర్, రొడ్డ రాజేశ్వర్, ఎరుకల మధు, సత్యనారాయణ, జనగామ సదవలి, నరెడ్ల ఓదెలు, ఎరుకల సురేష్, మిట్ట సురేష్ తదితరులు పాల్గొన్నారు.

---

# ప్రజా సమస్యలపైన ప్రభుత్వం దృష్టి సారించాలి

**- సిపిఎం కార్యదర్శివర్గ సభ్యుడు ముత్యంరావు**

మంథని రూరల్ - ప్రభాతవార్త



ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపైన ప్రభుత్వం దృష్టి సారించి వాటిని పరిష్కరించే విధంగా కృషిచేయాలని సిపిఎం కార్యదర్శి వర్గ సభ్యులు ఎరవెల్లి ముత్యంరావు అన్నారు. సోమవారం విద్యార్ది యువత కార్యాలయంలో జరిగిన మంథని శాఖ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జెండావిష్కరణ చేసి సీతారం ఏచూరి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు ఆర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 9నెలలు గడుస్తున్నను ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపైన దృష్టి పెట్టడం లేదన్నారు. పంట రుణాలు పూర్తిస్తాయిలో మాఫీ కాకపోవటంతో రైతులు బ్యాంకుల చుట్టు తిరుగుతున్నారని, కౌలు రైతుల గురించి ప్రభుత్వం పట్టించుకోవటం లేదన్నారు. కార్మికులు నెలల తరబడి జీతాలు అందక దుర్భర జీవితం గడుపుతున్నారని అన్నారు. విద్యార్థులకు ఏలాంటి ఉద్యోగ, ఉపాధి అవవకాశాలు లేవని ఆయన పేర్కొన్నారు. ఇప్పటికైన ప్రభుత్వం ప్రజా సమస్యలపైన దృష్టిసారించి పనిచేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి బూడిద గణేష్, నాయకులు ఆర్ల సందీప్, వెల్పుల సురేష్, బి. రవి, గొరెంకల సురేష్, మౌర్య, సమ్మయ్య తదితరులు పాల్గొన్నాం

---

# పైలెట్ ప్రాజెక్ట్‌లో అడవీ శ్రీరాంపూర్ ఎంపిక హర్షణీయం

**- మంత్రిని సన్మానించిన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు**

ముత్తారం, ప్రభాతవార్త.



రాష్ట్ర ప్రభుత్వం టీ ఫైబర్ ద్వారా గ్రామాల్లో ఇంటింటికి ఇంటర్నెట్ అందించేందుకు గాను పైలెట్ ప్రాజెక్ట్ కింద మూడు గ్రామాలను ఎంపిక చేయగా, అందులో ముత్తారం మండలంలోని అడవీ శ్రీరాంపూర్‌ను కూడా ఎంపిక చేయడం హర్షణీయమని కాంగ్రెస్ ముత్తారం మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ, అడవీ శ్రీరాంపూర్ మాజీ ఎంపిటిసి దొడ్డ గీతారాణి హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు హైదరాబాద్‌లో రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబును వారు మర్యాదపూర్వకంగా కలిసి, పూలబొకే అందజేసి, శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. అడవీ శ్రీరాంపూర్ గ్రామాల్లో పైలెట్ ప్రాజెక్ట్ కింద ఎంపిక చేసినందుకు గాను గ్రామ ప్రజల పక్షాన వారు మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.

---

# తెలంగాణ ఉద్యమ కళాకారుల జిల్లా అధ్యక్షునిగా గోస్కుల రమేష్ ఏకగ్రీవం

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండలం అడవీ శ్రీరాంపూర్ గ్రామానికి చెందిన గోస్కుల రమేష్ తెలంగాణ ఉద్యమ కళాకారుల పెద్దపల్లి జిల్లా అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు సోమవారం అడవీ శ్రీరాంపూర్ గ్రామంలో రాష్ట్ర అధ్యక్షులు ఎల్లా పోశెట్టి ఆదేశాల మేరకు ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షులు గుండేటి అయిలయ్య యాదవ్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు నూనె రాజేశం ఆధ్వర్యంలో ఎన్నికలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షునిగా గోస్కుల రమేష్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నియామకపు పత్రాన్ని అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ కళాకారుల సమస్యల పరిష్కారం కోసం తనవంతు కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. తన నియామకానికి సహకరిం చిన వారికి ఆయన కృతజ్ఞ తలు తెలిపారు. ఈ కార్య క్రమంలో కళాకారులు పిట్టల రమేష్, తూండ్ల రాజయ్య, దుబాసి శ్రీనివాస్, గాజుల రమేష్, పులిపాక బానయ్య, బందెల సంపత్ తదితరులున్నారు.

---

# ఆహ్వాన సంఘం కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

గోదావరిఖని, ప్రభాతవార్త.

సిపిఎం పెద్దపల్లి జిల్లా 3వ మహాసభలు నవంబర్ నెలలో సిపిఎం ఎన్టీపీసీ రామగుండం ఏరియా కమిటీ ఆధ్వర్యంలో జరగనున్నాయని, దీనికి సంబంధించి ఆహ్వాన సంఘం సమావేశం నేడు ఎన్టీపీసీ ఎఫ్‌సిఐ క్రాస్ రోడ్డు శ్రీ కృష్ణ పంక్షన్ హాల్‌లో జరుగనుందని సిపిఎం జిల్లా కార్యదర్శి వై.యాకయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు భూపాల్ హాజరవుతారని, ఆహ్వాన సంఘం కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు, శాఖ కార్యదర్శులు, పార్టీ సభ్యులు, శ్రేయోబిలాషులు పెద్ద మొత్తంలో హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

---



# మంథని వార్త

## కాంపౌండ్ వాల్ నిర్మాణానికి శంకుస్థాపన

మంథని రూరల్ - ప్రభాతవార్త



మంథని మండలం సూరయ్యపల్లి గ్రామ శివారులో ఉన్న మాతాశిశు ఆరోగ్య కేంద్రానికి కృషల్ ఫండ్ బ్యాలెన్స కింద మంజూరైన రూ.36లక్షలతో నిర్మించే కాంపౌండ్ వాల్ పనులకు మంథని మున్సిపల్ ఛైర్‌పర్సన్ పెండ్ర రమసురేష్‌రెడ్డి సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఛైర్‌పర్సన్ మాట్లాడుతూ మంత్రి శ్రీధర్‌బాబు ప్రత్యేక చోరవతో మాతాశిశు ఆరోగ్య కేంద్రానికి కాంపౌండ్ నిర్మాణానికి నిధులు మంజూరు చేశారని అన్నారు. కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సూపరిండెంట్ మనోహర్, ఏఈ షాహబాజ్, మంథని సత్యం తదితరులు పాల్గొన్నారు.

## బోగె రాజారాం సంస్మరణ సభను విజయవంతం చేయండి

**- పాల్గొననున్న మంత్రి, పెద్దపల్లి ఎంపి**

మంథని రూరల్ - ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర అంబేడ్కర్ యువజన సంఘం రా ష్ట్ర మాజీ అధ్యక్షుడు బోగె రాజారాం 3వ వర్ధంతిని ఈనెల 25న మంథనిలో నిర్వహించే సభకు రాష్ట్ర ఐటీ మంత్రి శ్రీధర్‌బాబు, పెద్దపల్లి ఎంపి వంశీకృష్ణ, చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి, రాష్ట్ర పరిశ్రమల డైరక్టర్ వెంకయ్య, తెలంగాణ అంబేడ్కర్ యువజన సంఘం వ్యవవస్తాపకులు జేబి రాజు హాజరవుతారని ఈ కార్యక్రమాన్ని దళిత బందువులు విజయవంతం చేయాలని అంబేడ్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు నక్క రవి, డివిజన అధ్యక్షుడు రామగిరి కుమార్, మండల అద్యక్షుడు జంజర్ల శ్రీనివాస్, నూకల బానయ్య, ఆర్ల జ్ఞానేందర్, బోగె తిరుపతి, ఐఆర్‌వి రాజు, సింగారపు కిష్టయ్య కోరారు. ఈ సంస్మరణ సభను దళిత సంఘాలు, తెలంగాణ ఉద్యమకారులు, మేధావులు, అంబేడ్కరిస్టులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.

## చివరి ఆయకట్టు వరకు ఎస్ఆర్ఎస్పి నీటిని అందిస్తాం

**- కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు చొప్పరి సదానందం**

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండలంలోని ఖమ్మం పల్లి, రామయ్యపల్లె, జిల్లెళ్లపల్లి గ్రామాల్లో చివరి ఆయకట్టు వరకు ఎస్ఆర్ఎస్పి నీటిని అందిస్తామని కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు చొప్పరి సదానందం, మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ అన్నారు. ముత్తారం మండలంలోని ఖమ్మంపల్లి, రామయ్యపల్లె, జిల్లెళ్ల పల్లి, సీతంపల్లి, రామకృ ష్టాపూర్ తదితర గ్రామాలకు సంబంధించిన రైతుల పంటలకు నీరు అందడం లేదని మంత్రి శ్రీధర్‌బాబు దృష్టికి తీసుకు పోగా, వెంటనే స్పందించిన మంత్రి శ్రీధర్‌బాబు ఎస్ఆర్ఎస్పి అధికారులకు ఫోన్ చేసి, ఎస్ఆర్ఎస్పి నీటిని విడుదల చేయాలని సూచించారు. దీంతో ఆయా గ్రామాల రైతుల పక్షాన మంత్రికి వారు కృతజ్ఞతలు తెలిపారు.

# ఓపిక, సంయమనం పాటిస్తూ వైద్య సేవలందించాలి

**- రామగుండం మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్**

గోదావరిఖని, ప్రభాతవార్త.



ఓపిక, సంయమనం పాటిస్తూ రోగులకు వైద్య సేవలందించాలని నగర మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్ వైద్యులకు సూచించారు. ఆసుపత్రి డెవలప్‌మెంట్ కమిటీ సొసైటీ సభ్యుడైన మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్ సోమవారం గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్యులు అనధికారికంగా విధులకు గైర్హాజరవడం, పని వేళల్లో అందుబాటులో ఉండకపోవడం వంటి ఫిర్యాదులు వస్తున్నాయని అన్నారు. మూడు రోజుల ముందుగా సమాచారం ఇచ్చినప్పటికీ ఎనిమిది విభాగాలకు సంబంధించి కేవలం మూడు విభాగాల అధిపతులు గైర్హాజరు కావడం, కాంట్రాక్ట్ వైద్యులుగా సేవలందించడానికి ఎందరూ ముందుకు రాకపోవడంతో పని భారం ఇబ్బంది పడుతున్నామని, మేయర్ దృష్టికి తీసుకు వచ్చారు. వైద్యులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించి, మరింత మెరుగైన వైద్య సేవలందించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై ఎమ్మెల్యే, కలెక్టర్, ఆరోగ్య శాఖ మంత్రి దృష్టి తీసుకెళ్తానని అన్నారు. ఈ సమావేశంలో మెడికల్ సూపరింటెండెంట్ టిపి దయాళ్ సింగ్‌తోపాటు వివిధ విభాగాల అధిపతులు ఎ.అశోక్, ఆర్.అరుణ, మరియా శిరోమణి, ఆర్ఎంఓలు రేణుక, చంద్రశేఖర్, అశోక్ కుమార్, అప్పారావుతోపాటు తదితరులున్నారు.

## పోషకాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం


భీమారం,ప్రభాతవార్త :



ఆహార ఆరోగ్యం దేశ సౌభాగ్యం అనే నినాదంతో కేంద్ర ప్రభుత్వం చేపట్టినటువంటి పోషణమాసంలో భాగంగా సోమవారం రోజున భీమారం మండలం పసునూర్ గ్రామంలో అంగన్వాడీ కేంద్రంలో కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రామీణ ప్రాంతాలలో లభించే ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు, చిరుధాన్యాలు, గింజ ధాన్యాలలో ఎక్కువ పోషకాలు ఉంటాయని, ముర్రుపాల ప్రాముఖ్యత గురించి అలాగే కేవలం తల్లిపాలు ఆరు నెలల వరకు ఆ తర్వాత అనుబంధ పోషక ఆహారంతో పాటు తల్లిపాలు పట్టాలన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తాజా మాజీ సర్పంచ్ లచ్చునాయక్ పాల్గొని మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రతే గ్రామ ఆరోగ్యమని తెలిపారు. సీజనల్ వ్యాధుల పట్ల ప్రతి ఒక్కరు అవగాహనతో ఉండాలని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ భాగ్యలక్ష్మి, అంగన్వాడీ టీచర్ కవిత, ఎఎన్ఎం రాద, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఆది శ్రీనివాస్

మల్యాల, ప్రభాత వార్త:



మల్యాల మండల కేంద్రానికి చెందిన వంగల మహిత అనే వివాహిత ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను సోమవారం ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పరామర్శించారు. ఈ సందర్భంగా మృతికి గల కారణాలను తెలుసుకోని సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు దొంగ ఆనంద రెడ్డి, దారం ఆదిరెడ్డి, మ్యాక లక్ష్మణ్, బత్తిని శ్రీనివాస్, వంశీ, వెలమ కృష్ణారెడ్డి, శనిగరం తిరుపతి, అల్లూరి రాజు తదితరులు పాల్గొన్నారు.

## చెరువుని తలపిస్తున్న గుంపుల పాఠశాల

ఓదెల, ప్రభాత వార్త:



ఓదెల మండలంలోని గుంపుల గ్రామంలో ప్రభుత్వ పాఠశాల ఆవరణలోకి కెనాల్ నీళ్ళు అధికంగా రావడంతో పాఠశాల చెరువును తలపిస్తుందనే విషయాన్ని స్థానికులు తెలిపారు. కెనాల్ కాలువలో చెత్తాచెదారం పేరుకుపోయి పాఠశాల ఆవరణలోకి నీళ్లు వచ్చాయని, ఈ పాఠశాలలోనే అంగన్‌వాడీ కేంద్రం, గ్రామపంచాయతీ కార్యాలయం ఉన్నాయని, ప్రత్యేక అధికారి, గ్రామపంచాయతీ కార్యదర్శి చెరువు సమస్యను పరిష్కరించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

## ఉపాధ్యాయుల సమస్యల కోసం పోరాడుతా

**-ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో పోటీ చేస్తా ఆదరించండి**

**- కడారి అనంతరెడ్డి**

జగిత్యాల రూరల్,ప్రభాతవార్త :



ఉపాధ్యాయుల సమస్యలు తెలిసిన వారిని వారి సమస్యల కోసం పోరాడుతానని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేయనున్న కడారి అనంతరెడ్డి పేర్కొన్నారు. జగిత్యాల మండలం మోతె గ్రామంలో గల కెజిఆర్ స్కూల్ నందు సోమవారం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి కడారి అనంతరెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అనంతరెడ్డి మాట్లాడుతూ ఈ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఉపాధ్యాయులు మద్దతు ఇవ్వాలని గత 40 సంవత్సరాల నుండి టీచర్స్ ఎన్ని ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రత్యక్షంగా చూసిన వ్యక్తినని ఈసారి ఎన్నికల్లో తనకు మద్దతు తెలిపి గెలిపిస్తే ఉపాధ్యాయుల సమస్యల సాధనకై కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ట్రస్మా రాష్ట్ర కార్యదర్శి నర్సి రెడ్డి, ట్రస్మా నాయకులు గంగారెడ్డి కంది కైలాసం, అనిల్‌కుమార్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల మౌళిక వసతుల కోసం తహశీల్దార్ కు వినతి పత్రం

ఓదెల, ప్రభాత వార్త:



ఓదెల మండల కేంద్రంలో ప్రజలకు కనీస మౌళిక వసతులు కల్పించాలని తహశీల్ధార్ బి. యాకన్న కు వినతి పత్రాన్ని తాటికొండ వెంకటేశ్వర్లు, కృష్ణమాచారిలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఓదెల మండల కేంద్రంలో రవాణా బస్సు లు సౌకర్యం లేక ప్రజలు, ఉద్యోగస్థులు, దేవస్థానంకు వెళ్ళే భక్తులు, విద్యార్థులు, టీచర్లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఓదెల జనాభా 10వేలు ఉంటారని, ఓదెల మండల కేంద్రంలో భూమిని కేటాయించి కోర్టును ఏర్పాటు చేయాలని, అదే విధంగా తహశీల్ధార్ కార్యాలయం కోసం శాశ్వత భవనం నిర్మించాలని, సర్కిల్ పోలీస్ స్టేషన్ రెండు మండలాలకు గాను వదినలు ఏర్పాటు చేయాలని, ఓదెలలో రోడ్లు వెడల్పుకు పాలకవర్గం మార్కింగ్ ఇచ్చినా సంవత్సరాలు గడుస్తున్నా రోడ్లు వెడల్పు చేయలేదని దాని వలన మండల ప్రజలు దేవస్థాన భక్తులు బస్సు లు రాక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఓదెల నుండి కొలనూర్ గ్రామాల మధ్యలో వేయవలసిన తారు రోడ్డు పూర్తిగా వేయలేదని, ఆ రోడ్డును పూర్తిగా వేసి రవాణా సౌకర్యం కల్పించాలని, అదే విధంగా ఓదెల తారక రామ కాలనీ రైల్వే గేటు ఎల్‌సి 32 గేటు నుండి మండల డ్రాప్ కొమిరె ఎక్స్ రోడ్డు వరకు తారు రోడ్డు నిర్మించి ప్రజలకు, భక్తులకు సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తాటికొండ వెంకటేశ్వర్లు, తాటికొండ కృష్ణమాచారి, ఆర్ఎంపి డాక్టర్ ఎంబడి మల్లేష్ లు పాల్గొన్నారు.

## పర్యావరణాన్ని కాపాడడమే మన ప్రథమ విధి కావాలి

**- లీడ్ బ్యాంక్ మేనేజర్**

జగిత్యాల రూరల్,ప్రభాతవార్త :

పర్యావరణాన్ని కాపాడడం మనందరి బాధ్యత అని జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ రామ్‌కుమార్ అన్నారు. తెలంగాణ గ్రామీణ బ్యాంక్ లక్ష్మిపూర్ శాఖ ఆధ్వర్యంలో లక్ష్మిపూర్ గ్రామంలో స్వచ్ఛతా హి సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులచే స్వచ్ఛతా హి సేవా అవగాహన ర్యాలీ గ్రామంలోని ప్రధాన దారులవెంట తీయడం జరిగింది. ఆ తర్వాత గ్రామ పారిశుద్ధ్య కార్మికులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ హరికృష్ణ రీజనల్ అధికారి శ్రీనివాస్ ఎఫ్‌ది దివ్యావాణి ప్రత్యేక అధికారి రవిబాబు ఎపిఎం గంగాధర్ ఎఫ్ఎల్సీ మధుసూదన్, ఉపాధ్యాయురాలు సరోజిని ఇతర ఉపాధ్యాయులు సెక్రెటరీ రాజేష్ సమాఖ్య అధ్యక్షురాళ్లు సత్తవ్వ లావణ్య విఓఏలు రాజ్యలక్ష్మి, భాగ్యలక్ష్మి, అంగన్వాడీ టీచర్లు జయప్రద సునీత, మహిళా సంఘాల సభ్యులు విద్యార్థులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మోడీ సర్కారు అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతిఘటిద్దాం

**- సిఐటియు జిల్లా కార్యదర్శి సీపల్లి రవీందర్**

పెద్దపల్లి, ప్రభాతవార్త.



కేంద్రంలోని మోడీ సర్కారు అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతిఘటిద్దామని సిఐటియు జిల్లా కార్యదర్శి సీపల్లి రవీందర్ అన్నారు. సిఐటియు పెద్దపల్లి జిల్లా కమిటీ ఆద్వర్యంలో కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా సిఐటియు జాతీయ కమిటీ పిలుపులో భాగంగా బ్లాక్ డేను సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్లేకార్డులతో నిరసన తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 2019లో వేతనాల కోడ్‌ను, 2020లో ఐఆర్ కోడ్‌ను, ఓఎస్‌హెచ్‌కోడ్‌ను, సామాజిక భద్రత కోడ్‌ను మొత్తం నాలుగు లేబర్ కోడ్లను బిజెపి కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో ఆమోదించిందని, అంతకు ముందున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి, వాటి స్థానంలో 4 లేబర్ కోడ్లను తెచ్చిన బిజెపి ప్రభుత్వం కార్మిక వర్గ హక్కులను విదేశీ, స్వదేశీ పెట్టుబడిదారులకు కట్టబెట్టి కార ఇమక వర్గానికి తీవ్రమైన నష్టం చేసిందని అన్నారు. పార్లమెంట్‌లో ప్రజాస్వామ్య పద్ధతిలో చర్యలు జరపకుండా యాజమాన్యాలకు కొమ్ము కాస్తుందని అన్నారు. ప్రాథమిక హక్కులను భంగం కలిగించే లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు సామనపల్లి వెంకటస్వామి, నాయకులు మాంకాళి సురేష్, బొంకూరి సాగర్, కుక్క అన్వేష్, బొంకూరి శంకర్, సలిగంటి రాజేందర్, కిరణ్, గౌరయ్య, కనకలక్ష్మి, స్వప్న, లలిత తదితరులున్నారు

## బెస్ట్ సర్వీస్ ఫర్ సొసైటీ జాతీయ అవార్డుకు ఎంపికైన మద్దెల దినేష్

గోదావరిఖని, ప్రభాతవార్త.



బెస్ట్ సర్వీస్ ఫర్ సొసైటీ జాతీయ అవార్డుకు గోదావరిఖనికి చెందిన ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షుడు మద్దెల దినేష్ ఎంపికయ్యారు. ఆంధ్రప్రదేశ్‌లోని తిరుపతిలో అక్టోబర్ 6 ఆదివారం రోజున అవార్డు సెలెక్షన్ కమిటీ నేషనల్ చైర్మన్, బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షులు నల్లా రాధాకృష్ణ చేతుల మీదుగా ఈ అవార్డును ఆయన అందుకోనున్నారు. తనను ఈ అవార్డుకు ఎంపిక చేసిన జాతీయ అధ్యక్షులు నల్లా రాధాకృష్ణకు, తెలంగాణ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ బాదె వెంకటేశంలకు మద్దెల దినేష్ ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలి

**- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్**

**- ప్రజావాణి కార్యక్రమానికి 167 దరఖాస్తులు**



**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:** ప్రజావాణి సమస్యలకు ప్రాధాన్యత ఇస్తూ వాటిని పరిష్కారించే దిశగా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అదేశించారు. సోమవారం సమీకృత కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో 167 దరఖాస్తులను కలెక్టర్ సందీప్ కుమార్ ఝ స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలు సమర్పంచిన దరఖాస్తులను క్షేత్ర స్థాయిలో పరిశీలించి నిర్ణయం తీసుకునే దరఖాస్తులు ఉంటే వాటికి సంబందించిన విచారణ త్వతరగతిన చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించాలి

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష - కలెక్టరేట్‌లో ప్రజా వాణి కార్యక్రమం**



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** ప్రజా సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించాలని స్థానిక సంస్థల జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజా వాణి కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీతో కలిసి పాల్గొన్నారు. ప్రజావాణి కార్యక్రమానికి వచ్చిన ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించి, సంబంధిత శాఖలకు జిల్లా కలెక్టర్ కేటాయించి, ప్రజల సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించాలని అన్నారు. సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 27 దరఖాస్తులు వచ్చినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు తదితరులున్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి





మొదటి పేజి తరువాయి..

సోమవారం కలెక్టరేట్లో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ప్రఫుల్ పటేల్, మున్సిపల్ కమిషనర్ చాహత్ భాజ్‌పాయ్‌తో కలిసి ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. కొన్ని దరఖాస్తులను అక్కడికక్కడే పరిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచొద్దన్నారు. ప్రజా సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలని ఆయా శాఖల అధికారులకు సూచించారు. ప్రజావాణిలో మొత్తం 267 వినతులు వచ్చాయన్నారు. రోజురోజుకూ చిన్నారులపై వీధి కుక్కలు, కోతుల దాడులు పెరుగుతున్నందున, మంగళవారం జిల్లా వ్యాప్తంగా గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. వెటర్నరీ సిబ్బందితో కలిసి పాఠశాలలకు వెళ్లి దాడులకు గురవకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విద్యార్థులకు వివరించాలన్నారు. ఈ కార్యక్రమాన్ని మండలాల అధికారులు ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలన్నారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 22 వేల మంది విద్యార్థులకు బూట్లు సాక్సులు పంపిణీ చేస్తున్నామని అధికారులు క్షేత్రస్థాయిలో వాటి నాణ్యత పరిశీలించి, అందరికీ అందాయో లేదో వారం రోజుల్లోగా నివేదిక అందించాలని ఆదేశించారు. 2023 జూన్ నాటికి ధరణిలో పెండింగ్‌లో ఉన్న భూ సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు.

# ప్రజావాణి సమస్యలకు సత్వర పరిష్కార మార్గం చూపాలి

**- ప్రజావాణి ఫిర్యాదులు 56 - జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్**

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే సమస్యలకు సత్వర పరిష్కార మార్గం చూపాలని జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను అదనపు కలెక్టర్ గౌతంరెడ్డితో కలిసి స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఎన్నో వ్యయ ప్రయాసాలకు ఓర్చి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. ఆర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 56, ఫిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గౌతంరెడ్డి, కలెక్టరేట్ ఏవో హన్మంతరావు, వివిధ జిల్లాస్థాయి అధికారులు, కలెక్టరేట్ పర్యవేక్షకులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# మళ్లీ తెరపైకి పివి జిల్లా



మొదటి పేజి తరువాయి..

నిన్న గాక మొన్న జరిగిన అసెంబ్లీ సాధారణ ఎన్నికలకు ముందు పివి జిల్లా ఏర్పాటుకు హామీ ఇచ్చిన మంత్రి శ్రీధర్‌బాబుకు మరోమారు సోమవారం జమ్మికుంటకు వచ్చిన సందర్భంగా జిల్లా సాధన కమిటీ జెఎసి నేతలు కన్వీనర్ బి సదానందం, పోడిశెట్టి వె ంకట్రాజం, వేల్పుల రత్న, పల్కాల ఈశ్వర్‌రెడ్డిల ఆధ్వర్యంలో రాష్ట్ర ఐటి శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్‌బాబుకు వినతి పత్రం సమర్పించారు. 33జిల్లాల ఏర్పాటులో అన్ని అర్హతలు కల్గిన హుజురాబాద్‌ను పక్కనపెట్టి కనీస అర్హతలు లేనటువంటి ప్రాంతాలను జిల్లాలుగా ప్రకటించారని, అలా చేయడం మన ముద్దు బిడ్డ పివి నర్సింహరావును అగౌరవ పర్చడమేనని జెఎసి నేతలు వారి వినతి పత్రంలో ఆవేదన వ్యక్తం చేసారు. హుజురాబాద్ ప్రాంతానికి చుట్టు 11-13 మండలాలు కూడలిగా ఉన్నదని, ఈ ప్రాంతానికి శాస్త్రీయంగా, భౌగోలికంగా, జనభా పరంగా అన్ని అర్హతలు ఉన్నాయని, ఇప్పటికైన ప్రపంచ దేశాల ప్రజల చేత పరిపాలన దక్షుడు అని కొనియాడబడిన మాజీ ప్రధాని పివి నర్సింహరావు పేరున హుజురాబాద్‌ను జిల్లాగా ఏర్పాటు చేయాలని జెఎసి నేతలు విజ్ఞప్తి చేసారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ తమ మ్యానిఫెస్టోలో హుజురాబాద్‌ను జిల్లాగా చేస్తామని ఇచ్చిన హామీని జెఎసి నేతలు గుర్తు చేసారు. హుజురాబాద్ ప్రాంత ప్రజల చిరకాల వాంఛ ఆ మహానీయుని పేరున జిల్లా ఏర్పాటు చేయడం మనందరి బాధ్యత అని, ఆయన పేరున జిల్లా ఏర్పాటు అయితేనే తెలంగాణ బిడ్డలుగా, తెలంగాణ ప్రభుత ్వం ఆయనకు సముచితమైన గౌరవం దక్కుతుందన్నారు. లేనిపక్షంలో జిల్లా ఏర్పాటుకై ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని జెఎసి నేతలు ఆగ్రహం వ్యక్తం చేసారు. హుజురాబాద్‌లో అంబేద్కర్ భవన నిర్మాణాన్ని పూర్తి చేయాలని జెఎసి నేతలు మంత్రి శ్రీధర్‌బాబును కోరారు. ఈ కార్యక్రమంలో జెఎసి నేతలు వేల్పుల ప్రభాకర్, కొడిగూటి మొగిలయ్య, తాటపల్లి రాజయ్య, ఈ రవీందర్‌రెడ్డి, కె మొగిలయ్య, శ్రీనివాస్, జయవర్ధన్, బి రమేష్, ఈ రవీందర్‌రెడ్డి, చంద్రగిరి శ్రీనివాస్, కె వెంకటస్వామి, ఆవాల నరహరిలతో పాటు పలువురు నేతలు పాల్గొన్నారు.

# గ్రీవెన్స్ డే సందర్భంగా పలు ఫిర్యాదులను పరిశీలించిన జిల్లా ఎస్పీ అశోక్‌కుమార్

**బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలని అధికారులకు ఆదేశం**

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్‌డేలో భాగంగా సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 11 మంది ఆర్జీదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు. ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. పోలీస్‌స్టేషన్‌కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్రస్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడడం జరుగుతోందని తెలిపారు.

